ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 12, జనవరి 2025 16 పేజీలు



## పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు





వివరాలు లోపలి పేజీల్లో...



# సమస్యల పరిష్కారానికే..భూ సర్వే

- భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో మోడల్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉండాలి
- జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక్కొక్క గ్రామంలో భూ సర్వే
- భూ సర్వే ద్వారా భూ ఆసాములకు భద్రత...
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**కొత్తగూడెం, జనవరి 11 – ప్రభాతవార్త:** జిల్లాలోని భూ సమస్యలు పరిష్కారానికై చేపట్టాల్సిన చర్యలు పై రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారం మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి రెవెన్యూ అధికారులతో ఐ డి ఓ సి కార్యాలయం స్టేట్ చాంబర్లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాకు విచ్చేసిన మంత్రికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల అవసరాల కోసం భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే చేపట్టాలని దానికి గాను సాధ్యాసాధ్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం భూమి వివరాలను మ్యాప్ ద్వారా పరిశీలించారు.

2వ పేజీ...

# పదవులు కాదు.. అభివృద్ధే శాశ్వతం

- పూసుకుంటను మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**దమ్మపేట, ఏజెన్సీ, జనవరి 11 ప్రభాతవార్త**

పదవులు శాశ్వతం కాదు ఎప్పటికీ అభివృద్దే శాశ్వతం అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని కొండ రెడ్ల గిరిజన గ్రామం లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జిల్లా అధికారులతో కలిసి పర్యటించారు. గత నెల 14వ తేదీన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తో కలిసి మంత్రి తుమ్మల పూసుకుంట గ్రామంలో పర్యటించారు. ఆరోజు గ్రామస్తులు పూసుకుంట గ్రామానికి వ్యవసాయ రంగానికి బోర్లు, విద్యుత్తు, రహదారి కావాలని కోరారు. సమస్యలు తెలుసుకున్న మంత్రి



2వ పేజీ...

# అర్హులందరికీ.. ప్రభుత్వ పథకాలు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, జనవరి 11, ప్రభాత వార్త :** అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు.



16వ పేజీలో...

# సమాజ హితమే మా అభిమతం

- -గిరిజన గ్రామాలకు మెరుగైన వసతులు కల్పించాలి
- -ఆదివాసీలకు కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చెయ్యాలి



8వ పేజీలో...

# ప్రజల అవసరాల కోసం భూ సమస్యల పరిష్కారానికి భూ సర్వే

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతి గ్రామంలో భూమి సాగు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్న ప్రజలకు వివిధ కారణాల వల్ల భూ సమస్యలు ఉన్నాయని పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. దీనిలో భాగంగానే గిరిజన జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదు నియోజకవర్గాలలో స్థానిక శాసన సభ్యుల సూచన మేరకు ప్రతి నియోజకవర్గంలో ఒక పెద్ద సర్వే నెంబర్ ను తీసుకొని ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి, అటవీ భూమి మరియు పట్టా భూమి ఉండటం వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆయన అన్నారు. తరతరాల నుండి అనేక రాజకీయ పార్టీలు వ్యక్తులు అధికారులు వస్తున్న గాని సమస్యకు తగిన పరిష్కారం చూపలేదని, ఈ భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి గాను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ రాజ్యంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగా బైఫరిగేషన్ చేయడానికి సాధ్య అసాధ్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గతంలో మంజూరు చేసినటువంటి లావణ్య పట్టా రికార్డులు ప్రస్తుత కార్డుల్లో ఉన్న భూమిని సరి చూడాలని ఆదేశించారు. దీని ద్వారా బోగస్ పట్టాలను రద్దు చేయొచ్చని అధికారులకు సూచించారు. జిల్లా లో ఏ సర్వే నెంబర్లు ఎంత భూమి ఉంది పట్టా భూమి ఎంత, అటవీ భూమి ఎంత, ప్రభుత్వ భూమి ఎంత సర్వే ద్వారా తెలిపోతుందని దీని ద్వారా భూ సమస్యల కు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. భూమి సర్వే చేయడానికి గాను అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదునాతన పరికరాలను ఉపయోగించి భూ సర్వే ను ఫిబ్రవరి లో పూర్తి చేయాలన్నారు. భూ సర్వేకు అవసరమైన సర్వేయర్లను నియమించుకోవాలన్నారు. అదేవిధంగా భూ సర్వే ప్రక్రియ కు ప్రత్యేక అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు ఆదేశించారు. రాష్ట్రంలోనే భూ సమస్యల పరిష్కారానికి జిల్లా మోడల్ గా నిలవాలన్నారు. దీని ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారానికి మరియు భూ ఆసాముల కు భద్రత చేకూరుతుందన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఉమ్మడి ఖమ్మంజిల్లా ఏడి సర్వే ల్యాండ్, రికార్డ్ అధికారి శ్రీనివాసులు, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, కొత్తగూడెం నియోజకవర్గం తాసిల్దార్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పదవులు కాదు.. అభివృద్ధే శాశ్వతం

(మొదటి పేజీ తరువాయి..)




తుమ్మల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి సంక్రాంతి లోపు గ్రామస్తుల సమస్యలను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. దానికి అనుగుణంగా సంక్రాంతికి ముందే రహదారి అనుమతులను వచ్చేలా చర్యలు చేపట్టారు. రహదారులకు మధ్య అవసరమైన మూడు వంతెనలను రూ :4. కోట్ల 18 లక్షల పనులను శనివారం నాడు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జిల్లా అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. వ్యవసాయ భూములకు 12 బోర్లు ఏర్పాటు చేసి పామాయిల్ సాగు ప్రక్రియను ప్రారంభించారు. అక్కడే ఉన్న గిరిజనులతో వారి భాషలో మాట్లాడుతూ పామాయిల్ సాగు తో పాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపిన విధంగా అంతర పంటగా మునగ సాగు చేయవలసిందిగా వారికి తెలిపారు. అనంతరం గ్రామస్తుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులను పూసుకుంట, కటుకూరు గ్రామాలకు అవసరమైన విద్య, వైద్యంతో పాటు వారి అభివృద్ధికి కావలసిన వనరుల పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులతో మాట్లాడించారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ సొంత జిల్లా కి కలెక్టర్, ఎస్పి, పి ఓ లు మంచి పని చేసేవారు దొరకటం నా అదృష్టం అన్నారు. గిరిజనులు బిడ్డలు కూడా మన స్థాయిలో కూర్చునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత తీసుకుంటుందన్నారు. కొండ రెడ్ల జాతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపిన విధంగా ఆదివాసీలకు కావలసినటువంటి వసతులను పూర్తిగా ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో అధికార యంత్రాంగం మొత్తం పూసుకుంట, కటుకూరు గ్రామాలపై దృష్టి పెట్టి వ్యవసాయ రంగం, విద్యా , వైద్యం, స్వయం ఉపాధి సంఘాల ద్వారా వారిని అభివృద్ధి చేయాలన్నారు. ఈ గ్రామంలో ఉన్న ఆదివాసి ప్రతి బిడ్డ పాఠశాలలో చేర్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని, చదువు ద్వారా కుటుంబం ఆర్థికంగా, ఆరోగ్య పరంగా, సమాజంలో మంచి గుర్తింపుతో పాటు అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తాను పనిచేసిన కాలంలో ఆదివాసీ బిడ్డల చదువుల కోసం ఎక్కువగా రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు చేయడం జరిగిందని. ఆదివాసి బిడ్డలు చదువుకొని ఆ కుటుంబాలు చాలా సంతోషంగా ఉన్నాయన్నారు. ప్రతి బిడ్డను మీరు కష్టపడి చదివించండి మీ తాతలు, తల్లిదండ్రులు, ఆకులు అలములు తిని బ్రతికారని కానీ నేడు మీ పిల్లలు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని వారి జీవితాలు మారాలని అన్నారు. గతంలో పనిచేసిన ప్రభుత్వంలో 30 కోట్లు అభివృద్ధికి కేటాయించానని గ్రామ అభివృద్ధి చెందాలంటే రహదారి చాలా అవసరం అన్నారు. అందుకోసమే ఈ గ్రామానికి రహదారి మంజూరు చేసినట్లు దీని ద్వారా మండల కేంద్రానికి వారు రవాణా సౌకర్యం మెరుగుపడి వారు పండించిన పంటను వారే అమ్ముకొని అభివృద్ధి చెందుతారని, మీరు వెంటనే రహదారు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అడవులను ప్రకృతిని ఆస్వాదిస్తూ గిరిజనులు హాయిగా బ్రతుకుతున్నారని వారి సంస్క ృతిని ప్రకృతిని కాపాడి వారిని బ్రతకనిద్దా మన్నారు. వారానికో పది రోజులకు ప్రతి శాఖకు చెందిన అధికారులు ఈ గ్రామానికి వచ్చి వారికి ఉన్న ఉపాధి అవకాశాలను గొర్రెలు, పెరటి కోళ్లు, గేదెలు, పశువులు, మేకలు, గొర్రెలు, వంటి వాడితో జీవనోపాధి ప్రభుత్వం కల్పిస్తుందని వసతులను, అవసరాలను గుర్తించి వారికి చేయూతనివ్వాలని ప్రతి అధికారి సమన్వయతో పని చేయాలని సూచించారు. వారి జీవితాలు అభివృద్ధి చెంది వాళ్ల కళ్ళల్లో చూసే సంతోషం చాలన్నారు. పదవులు శాశ్వతం కాదు ఎప్పటికీ అభివృద్దే శాశ్వతం అని అన్నారు. విద్య వైద్య రంగాలతో పాటు ప్రతి ఒక్కరి జీవనోపాధికి, సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వామని ఇప్పటికే ఇచ్చిన హామీల ప్రకారం ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రైతు రుణమాఫీ, వంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం 40 సంవత్స రాల లో పూసుకుంట లో జరగని అభివృద్ధి మా ప్రభుత్వంలో జరుగుతుందని, అభివృద్ధికి కట్టుబడి పని చేస్తానని భగవంతుడు ద్వారా మీరు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని తెలిపారు. పూసుకుంటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రు ల సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం గ్రామస్తులకు మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చదువుకునే పిల్లలకు, బట్టలు షూస్, గ్రామస్తులకు దుస్తులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, డిఆర్డిఓ విద్య చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మధు, సిపిఓ సంజీవరావు, ఇతర శాఖల అధికారులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ అడ్వైజరీ కమిటీ మెంబర్, ఆయిల్ ఫామ్ రైతు సంఘ అధ్యక్షులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, ఎర్ర వసంతరావు, మన్యం అప్పారావు, ఎల్లిన మురళి, సీనియర్ నాయకులు రావు గంగాధరరావు, పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, ఎర్ర గొర్ల రాధయ్య, గ్రామ ప్రజలు తదితర పాల్గొన్నారు.



# ఖమ్మం ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా రామోజీ రమేష్

ఖమ్మంక్రైం, ప్రభాతవార్త :



ఖమ్మం ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా రామోజీ రమేష్ నియమితులయ్యారు. నల్గొండ జిల్లా డీటీసీ అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఈయన ఖమ్మంకు బదిలీ అయ్యారు. ఇందుకు సంబంధించిన ఆదేశాలను రాష్ట్ర స్పెషల్ ఛీఫ్ సెక్రటరి రవిగుప్త జారీ చేయగా శనివారం రామోజీ రమేష్ బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో ఖమ్మం రూరల్ ఏసీపీ, ట్రాఫిక్ ఏసీపీ తదితర హోదాలో పనిచేసిన అనుభవం, ఖమ్మంపై అవగాహన కలిగి ఉన్నారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పలువురు పోలీసు శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా రామోజీ రమేష్ తన మార్క్‌ను చూపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆయుర్వేద వైద్యుడు బాబు మృతి

*మధిర జనవరి 11 ప్రభాతవార్త*



మధిర పట్టణానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద హోమియో వైద్యులు బాడిశెట్టి నాగ మస్తాన్ బాబు (42) ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. నెల రోజులుగా అనారోగ్యానికి గురైన ఈయన హైదరాబాదులోని ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సుమారు 15 ఏళ్ల నుండి ఈ ప్రాంతంలో ఆయుర్వేద హోమియో ఎలక్ట్రో హోమియో ఆక్యుపల్చర్ వైద్యవిధానాల ద్వారా ఈయన సామాజిక సేవ దృకృథంతో సేవలందిస్తూ వస్తున్నారు. ఈయనకు భార్య ఇరువురు కుమారులు ఉన్నారు. అందరితో ఆత్మీయ ంగా పలకరించే ఈయన మృతి చెందిన వార్త స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈయన అంత్యక్రియలు వారి స్వగ్రామం కడప జిల్లా రైల్వే కోడూరు లో ఆదివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## నమ్మించి మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

*కామేపల్లి, జనవరి 11 ప్రభాత వార్త :*

నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై బి.సాయి కుమార్ శనివారం తెలిపారు. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన బోడ మంగ్యాజీ గత సంవత్స రం కాలం నుండి ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుండి లక్షల రూపాయలు తీసుకొని వారికి ఉద్యోగాలు ఇప్పించకుండా డబ్బులు ఇవ్వకుండా తిరుగుతున్నాడని ఎస్ఐ తెలిపారు. కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం ఏరియాలోని తెలిసిన వ్యక్తుల ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పుతు తప్పించుకొని తిరుగుతున్నాడని సింగరేణి మండలంకు చెందిన భూక్యా హరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన్నట్లు ఎస్సై సాయికుమార్ వెల్లడించారు.

## స్థానిక ఎన్నికలలో పార్టీ సత్తా చాటాలి.
## బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధు
## మాజీ ఎమ్మెల్యే సండ్ర, కొండబాల



*మధిర జనవరి 11 ప్రభాతవార్త*

రానున్న స్థానిక సంస్థల మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. శనివారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఆయన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు ల కలిసి మధిరకు వచ్చారు. తొలత మున్సిపల్ చైర్ పర్సన్ మొండితో క లతజయకర్ ఇంటికి వెళ్లిన తాత మధు, సండ్ర వెంకట వీరయ్య వారితో స్థానిక పరిస్థితులపై మున్సిపాలిటీ ఎన్నికల సన్నద్ధంపై సమాలోచనలు జరిపారు. అనంతరం సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు తండ్రి అప్పారావు దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన వారు ఆయనకు నివాళులర్పించారు. ఆ తర్వాత పార్టీ కార్యాలయానికి చేరుకుని అక్కడ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తో కలిసి ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. తాతా మధు మాట్లాడుతూ, పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వివిధ పదవులను అనుభవించి పార్టీలు మారిన వారి పట్ల విమర్శలు చేసిన ఆయన, పార్టీ కోసం శ్రమించే వారికి ఎప్పటికీ అండగా ఉంటామన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారిన వారికి తగిన మూల్యం తప్పదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపాలిటీ ఎన్నికల్లో గులాబీ జెండా సత్తా చాటే విధంగా పార్టీ నాయకులు శ్రేణులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్తవారికి యువతకు నాయకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నదన్నారు. రాబోయే ఎన్నికల్లో తిరిగి రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి రానున్నదని కెసిఆర్ ముఖ్యమంత్రి కానున్నారనీ ఈ విషయాన్ని ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త గమనంలో ఉంచుకొని అడుగేయాలని ఆయన కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

*మధిర జనవరి 11 ప్రభాతవార్త*

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను శనివారం లబ్ధిదారులకు పార్టీ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. దుంప వెంకటేశ్వర రెడ్డి నాయకులు కర్నాటి రామారావు, పాటిబండ్ల సత్యంబాబు నిడమనూరి వంశీకృష్ణ, ఐలూరి సత్యనారాయణ రెడ్డి, పగిడిపల్లి డేవిడ్, మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, బాహటం వనజ, ఓబుల్ లక్ష్మారెడ్డి, బహటం శ్రీనివాసరాజు మొదలగు వారు పాల్గొన్నారు

## వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు



*ఎర్రుపాలెం, జనవరి 11, ప్రభాతవార్త:*

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం తెల్లవారుజామున స్వామివారికి సర్వాంగాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారికి పండ్లరసాలు, పంచామృతాలతో అభిషేకాలు చేశారు. ఉదయం ఏడుగంటల నుంచి భక్తులకు స్వామివారు దర్శనమిచ్చారు. జమలాపురం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. పలువురు భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. పద్మావతి, అలివేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి పల్లకి సేవగా మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ గిరిప్రదక్షణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, పర్యవేక్షకులు కె.విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ముఖ్య అర్చకులు మురళీమోహన్‌శర్మ, రాజీవ్ శర్మ, వేదపండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కరివేదకు నివాళులు అర్పించిన నందిని



*మధిర జనవరి 11 ప్రభాతవార్త*

మధిర పట్టణ ప్రముఖులు, సుశీల విద్యా సంస్థల అధినేత, కరివేద వెంకటేశ్వరరావు తండ్రి కరివేద అప్పారావు దశ ధినకర్మ శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి అమ్మ ఫౌండేషన్ చైర్ పర్సన్ మల్లు నందిని విక్రమార్క హాజరై ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## చైర్మన్ డివి నీ సన్మానించిన స్వచ్ఛ ఆటో కార్మికులు



*ఇల్లెందు, అర్బన్,జనవరి 11, ప్రభాతవార్త:*

ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ 23వార్డుకౌన్సిలర్లు,పాలకవర్గం లో మాకు ఇల్లందు మున్సిపా లిటీలో స్వచ్ఛ టాటా మ్యాజిక్ డ్రైవర్లుగా హెల్పర్లకు ఉపాధి కల్పించారన్నారు. శనివారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ని డ్రైవర్లు, హెల్పర్లు, రాజమ్మ రామారావు, రాజేష్, రాజు, చైర్మన్ కి దండ వేసి శాలువా కప్పి స్వీట్ తినిపించి ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు చాటారు. అనంతరంమాట్లాడు తూ ఈ పాలకవర్గంలో ఐదు సంవత్సరాల పాటు మాకు ఉపాధి కల్పించారన్నారు. మున్సిపాలిటీకి జాతీయ స్థాయి అవార్డు రావడంలో చైర్మన్, పాలకవర్గం, అధికా రుల సూచనలతో తడి పొడి చెత్త వేరు చేయడంలో ఇబ్బందులు కలిగిన వారి సూచన మేరకు పనిచేశాము దేశవ్యాప్తంగా అవార్డు వస్తదని భావించలేదన్నారు. చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు అందరికి మున్సిపల్ అధికారులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగ పద్మ సంపత్, రెడ్డి సాల్మన్ రాజ్, రమ విజయ మధువాని మహేష్,నాగమణి, మల్లయ్య నాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో సంబరాలు



*వైరా, జనవరి11,ప్రభాతవార్త:*

తెలుగు దనం ఉట్టిపడేలా స్థానిక వాణి వివేకానంద విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో ప్రిన్సిపాల్ వాణి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఆడపిల్లలు మహిళలు టీచర్లు పాల్గొని బహుమతులు సాధించారు. బహుమతులను స్థానిక మ్యాథమెటిక్స్ రావు వారు అందజేశారు. పాఠశాలలో వేడుకలు ప్రారంభించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు పాల్గొని తెలుగు సంప్రదాయానికి సంక్రాంతి పండుగ ప్రతీక అని మూడు రోజులపాటు జరిగే ఈ పండుగ మహిళలకు ఆడపిల్లలకు చాలా ప్రత్యేకత అని అన్నారు. ఈ పండుగను ఆనందదాయకంగా జరుపుకోవాలని ఆయన తెలియజేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, విద్యార్థిని, విద్యార్థులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు

## ఐదో వార్డులో నేడు ముగ్గుల పోటీలు

*వైరా, జనవరి11,ప్రభాతవార్త:*



వైరా షిరిడి సాయిబాబా మందిరం దగ్గర మధ్యాహ్నం రెండు గంటల నుండి సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు కన్సొలేషన్‌బహుమతులు, ముగ్గులు వేసిన ప్రతి మహిళలకు ప్రోత్సాహక బహుమతులు కూడా అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె తెలిఆపరు. పేరు నమోదు చేసుకోవడానికి 9908447676, 8341181258 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

## న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నవ వసంతాలు వేడుక

*వైరా, జనవరి11,ప్రభాతవార్త:*





న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 9వ వార్షికోత్సవ దినోత్సవాన్ని కాళోజి అవార్డు, గ్రహీత, సాహితివేత్త, కవి, విమర్శకులు డాక్టర్ రావులపాటి సీతారాం, వైరా ఏసిపి రెహ్మాన్ జ్యోతిప్రజ్వాలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను అతిథులను ఆకట్టుకున్నాయి. ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శించిన పరమానందయ్య, శిష్యుల కథ మంచి హాస్యాన్ని పండించింది. నీటిని పొదుపు చేయాలని లేకఉంటే భావితరాల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి, పాత తరానికి, కొత్త తరానికి మధ్య వచ్చిన మార్పులు ఎలా ఉన్నాయో స్కిట్స్ ద్వారా ప్రదర్శించిన తీరు ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్స్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్ మాట్లాడుతూ న్యూలిటిల్ ఫ్లవర్ ప్రారంభమై నేటికి 9 వసంతాలు పూర్తి చేసుకొని పదో వసంతంలోకి అడుగుపెడుతునన సందర్భం, ఈ క్రమంలో తల్లిదండ్రులు, మిత్రులు, శ్రేయోభిలాషులు చూపించిన ఆదరాభిమానాలు సహాయ సహకారాలు మరువలేనటువంటివి అని, అదేవిధంగా పిల్లలను అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచే విధంగా మా ఆకాడమిక్ ప్రోగ్రామ్‌ను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళుతూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నామని అన్నారు. పదో తరగతి ఫలితాల్లోను, ఎన్‌టిఏ నిర్వహించే మెయిన్స్, నీట్, ఈఏపిసెట్ ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించి ది బెస్ట్ ఇంజనీరింగ్ కాలేజీలకు పంపడం జరిగిందని అనాననరు. ఇదే క్రమంలో ఎన్‌సిసికి కూడా ప్రత్యేకమైన ప్రాధాన్యతను ఇవ్వడంతో విద్యార్థులు, విద్యా, ఉద్యోగ రంగాల్లో మరింత ముందుకు వెళ్లే విధంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అసిస్టెంట్ క మీషనర్ ఆఫ్ పోలీస్ ఎంఏ.రెహ్మాన్ మాట్లాడుతూ వైరా డివిజన్‌లో న్యూలిటిల్ ఫ్లవర్ ప్రారంభించిన 9 వసంతాల కాలంలోనే లిటిల్ ఫ్లవర్ స్పోకెన్ ఇంగ్లీష్‌కి అధిక ప్రాధాన్యతను ఇస్తూ లైఫ్ స్కిల్స్‌కి పెద్ద పీఠ వేసి విద్యార్థుల భవితకు భరోసా ఇస్తున్నారని అన్నారు. దేశ్యాప్తంగా నిర్వహించే జేఈఈ మెయిన్స్, నీట్ వంటి ఫలితాల్లో అద్భుతాలు సృష్టించడం న్యూలిటిల్ ఫ్లవర్‌కే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాళోజి అవార్డు గ్రహీత రావులపాటి సీతారాం, ఏసిపి రెహ్మాన్, కరస్పాండెంట్ భూమేష్‌రావు,డైరెక్టర్స్ కాపా మురళీకృష్ణ, కుర్రా సుమన్, లగడపాటి ప్రభాకర్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాజీవ్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పాయంకు వినతి

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ గ్రామస్తులతో కలిసి సిపిఐ మండల కార్యదర్శి మువ్వ వెంకటేశ్వరరావు,సబ్బా నాగేశ్వరరావు పినపాక ఎమ్మెల్యేపాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాజీవ్ నగర్ గ్రామం ఏర్పడి దాదాపు 35 సంవత్సరాల పైబడి వస్తున్న, ఇప్పటివరకు వారికి తాగునీరు గాని, రోడ్లు గాని, కరెంటు గాని లేకపోవడం, చాలా దౌర్భాగ్యం అని అన్నారు. గిరిజన సమస్యల పరిష్కారంలో ఐటీడీఏ వ్యవస్థ నిర్వీర్యం



చెందిందని అన్నారు. కూత వేటు దూరంలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలకు కూడా ఇంతవరకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయటంలో ఐటిడిఏ వ్యవస్థ విఫలం చెందిందని ఎద్దేవా చేశారు. ఐటీడీఏ లో ఉద్యోగులు నెలసరి జీతాలతో నెలకు ఒక గ్రామాన్ని అభివృద్ధి చేయవచ్చని చెప్పారని, పాయం వెంకటేశ్వరరావు గెలిచిన వెంటనే శ్రీరాంపురం ఎస్టి గ్రామానికి రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం శాంక్షన్ చేయించాడని, వారికి బూర్గంపాడు మండల సమితి సిపిఐ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అలాగే రాజీవ్ నగర్ గ్రామస్తులకు కూడా వారి మౌలిక వసతుల సాధనలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాయం త్వరలోనే ఆ గ్రామాన్ని సందర్శించి, వారికి మౌలిక వసతులు సాధనలకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, రాజీవ్ నగర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి వసుధ చేయూత

భద్రాచలంటౌన్, జనవరి 11, ప్రభాతవార్త :

భద్రాచలం కు చెందిన హోంగార్డు ఎం. సత్యనారాయణ సతీమణికు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో బాధితురాలు ఎం.రమకు వసుధ ఫౌండేషన్ చేయూతనందించింది. అత్యవసరంగా ఆమెకు చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు రూ. 10వేలను చెక్ రూపంలో



అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస రాజును కోరారు. ఈ క్రమంలో కు ఇందుకు సంబంధించిన చెక్కును ఆమె భర్త హోంగార్డు సత్యనారాయణకు శనివారం ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ .. ఏజెన్సీలో విద్యా వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో సైతం ఇటువంటి సేవలను మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలు రమ కు వసుధ ఫౌండేషన్ ఇప్పటికే రూ.20 వేలు చికిత్స కోసం అందజేయగా రెండో విడతగా రూ.10 వేలను ఇవ్వడం జరిగిందని ఫౌండేషన్ బాధ్యులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పివీ సత్యనారాయణ, ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థాన ఈవోను కలిసిన ఆల్‌పెన్షనర్స్

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన ఈవో రమాదేవిని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డివిజన్ కమిటీ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆల్ పెన్షనర్స్ 2025 సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు. అనంతరం శాలువలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కేవీఎస్ ఎల్వీ ప్రసాద్, కోశాధికారి డి. కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు ఎస్.రాజబాబు, డివిజన్ సంఘ అడ్వైజర్ నాయకులు మాదిరెడ్డి రామ్మోహనరావు, ఉపాధ్యక్షులు జి.మురళీ కృష్ణ, జిల్లా కౌన్సిలర్ అక్కయ్య, కార్యవర్గ సభ్యులు ఐలయ్య, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీల అభివృద్ధి కోసమే నిరంతరం కృషిచేస్తాం

**-సిఐ రాజువర్మ**

చర్ల, ప్రభాతవార్త :

ఆదివాసీల అభివృద్ధి కోసం చర్ల పోలీసులు నిరంతరం కృషిచేస్తారని పోలీస్ శాఖ ద్వారా అనేక విజయవంతంగా చేపట్టడం జరిగిందని విద్య వైద్యం త్రాగునీరు మౌళిక సదుపాయల కల్పనకు నిరంతరం పాటుపడతామని సిఐ రాజువర్మ అన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బట్టిగుడెం గిరిజనుల కోసం 1హెచ్ పీ మోటర్ అందజేసి చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామంలోని నలభై కుటుంబాలకు రగ్గులను దప్పట్లను అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మట్లాడారు.ఆదివాసీ గ్రామాలు నేడు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని చదువు క్రీడలు ఇలా అనేక రంగాలలో యువత ఆశక్తి కనబరుస్తుందని ఇదే బాటలో అందరూ ముందుకు సాగాలని అన్నారు.మావోయిస్టు ఉద్యమంలో చేరి తమ జీవితాలను నాశనంచేసుకోవద్దని మీ అభివృద్ధి కోసం ప్రభుత్వం పోలీస్ శాఖ ఎంతో కృషిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ నర్సిరెడ్డి స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



# వడ్డెర ఓబన్నకు నివాళులర్పించిన బిఆర్ఎస్ నేత రావులపల్లి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ రోడ్ లో భద్రాచలం వడ్డెర కార్మిక సంఘం ఆధ్వర్యంలో వడ్డెర ఒబన్న 207 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ పూలు చల్లి నివాళులర్పించారు. అనంతరం వడ్డెర కార్మిక సోదరులకు వడ్డెర ఓబన్న జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ కలిసికట్టుగా ఐక్యంగా ఉండి ప్రభుత్వాల నుంచి వచ్చే రాయితీలు పొందాలని, హక్కులు సాధించాలని అన్నారు. దేశ స్వతంత్ర పోరాటంలో వడ్డెర ఓబన్న పాత్ర చాలా గణనీయమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల నాయకులు అయినాల రామకృష్ణ,బద్ది బాబి, వడ్డెర కార్మిక సంఘం నాయకులు గుంజా చెన్నకేశవ, గుంజ లక్ష్మణ్ బాబు,సాయి, రామకృష్ణ, మల్లయ్య తదితరులు ఉన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు లేవు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో ప్రభుత్వం అధికారులు హడావిడిగా వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు, క్యాన్సర్ బా ది. తు ల కు, వితంతువులకు, కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు మూడు రంగుల



జెండా కలర్ వేసి ఈ ప్రభుత్వం ఇచ్చినట్టు ఆర్భాటం తప్ప ఎటువంటి కనీస సౌకర్యాలు లేవని ప్రజలు నివాసం ఉండడానికి వీలుగా లేవని, కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా ఉండాలని బిఆర్ఎస్ భద్రాచలం మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు శనివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా విమర్శించారు. ఎటువంటి సౌకర్యాలు కల్పించకుంటూ అంత హడావుడిగా ఇల్లు ఎందుకు ఇచ్చినట్లు అని ప్రశ్నించారు. కనీసం విద్యుత్తు, త్రాగునీరు సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా నివాసం ఉంటారో ప్రభుత్వం చెప్పాలని అన్నారు. ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల పక్షాన ప్రభుత్వానికి ఏమైనా ప్రేమ ఉంటే సంక్రాంతి పండుగ లోపు కనీస సౌకర్యాలు కల్పించాలని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందని ఆనందపడాలో ఉండడానికి వీలు లేదని బాధపడాలో అర్థం కాని స్థితిలో లబ్ధిదారులు ఉన్నారని, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయపోతే లబ్ధిదారుల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న 207వ జయంతి వేడుకలు

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో శనివారం వడ్డే ఓబన్న 207 వ జయంతి వేడుకలు కార్మిక వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర నాయకులు ఒబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికంటే ముందే వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతిగా బ్రిటిష్ వారి సేనలపై సమరసింహంలా విరుచుకుపడి 3000 మంది బ్రిటిష్ సైనికులను మట్టు పెట్టారన్నారు. దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి పరుగులు పెట్టించిన ఒబన్న పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంజా చెన్నకేశవ, కందికొండ సాయి, దండుగుల రామకృష్ణ, గుంజ కేశవ, వేముల సంతోష్, కోట గంగయ్య, పల్లపు సమయ్య, తురక రామకృష్ణ, దేవర్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# లెనిన్ శతవర్ధంతి సభను జయప్రదం చేయండి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

కామ్రేడ్ లెనిన్ శతవర్ధంతి సభను సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జనవరి 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10గంటలకునిర్వహించనుందని సీపీఐ (ఎం.ఎల్) రాష్ట్ర నాయకుడు కెచ్చెల రంగారెడ్డి తెలియజేశారు.శనివారంఆపార్టీ కార్యాలయంలో జరిగిన వాల్‌పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రష్యా దేశంలో కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో కార్మిక వర్గ విప్లవం తేవటానికి లెనిన్ అనుసరించిన సిద్ధాంతాలు, ఎత్తుగడలు ఏమిటో నాయకులు వివరిస్తారని, కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా నాయకులు కెచ్చెల కల్పన, డివిజన్ నాయకులు దాసరి సాయి ,మునిగెలశివ ,మహేశ్వరి , రామదాసు భాస్కర్ ,షకీరా, ఫిర్దౌజ్ ,శాంతక్క , క్లిష్ట వేణి , రమ ,బ్లేసి , నారా యణ ,మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## మిడియేషన్‌లో శిక్షణ పొందిన న్యాయవాదులకు సర్టిఫికెట్లు అందజేత





*కొత్తగూడెం లీగల్, జనవరి 11 - ప్రభాతవార్త:*
మిడియేషన్‌లో శిక్షణ పోందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు న్యాయవాదులకు తెలంగాణ హై కోర్టు జడ్జిలు సర్టిఫికెట్లు అందించారు. ట్రైని మిడియేటర్స్‌గా అడపాల పార్వతి, మహమ్మద్ సాదిక్ పాషాలు ఈ సర్టిఫికెట్లు అందుకున్నారు. భారత సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మిడియేషన్ ఆర్బిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని తెలంగాణ జూడిషియల్ అకాడమీ లో జరిగిన ఐదు రోజుల ట్రైనింగ్ లో జిల్లా కోర్టు నుండి ప్రాతినిధ్యం వహించి మిడియేషన్ లో శిక్షణ పోందిన న్యాయవాదులు అడపాల పార్వతి, మహమ్మద్ సాదిక్ పాషా, లకు ట్రైనింగ్ అనంతరం జూడిషియల్ అకాడమీ లో జరిగిన కార్యక్రమంలో ట్రైని మిడియేటర్స్ గా సర్టిఫికెట్లు అందించారు. తెలంగాణ జూడిషియల్ అకాడమీ ప్రెసిడెంట్, హై కోర్టు జస్టిస్ పి.సామ్ కొశి, తెలంగాణ మిడియే షన్, ఆర్బిటేషన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు హైకోర్టు జస్టిస్ కే.లక్ష్మణ్, తెలంగాణ మిడియేషన్, ఆర్బిటేషన్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు హైకోర్టు జస్టిస్ జే. శ్రీనివాస్ రావు పాల్గొని సర్టిఫికెట్స్ అందజేశారు.

## సీపీఆర్ఎంఎస్ సభ్యత్వం కోసం సర్క్యులర్ జారీ చేయాలి: మాధవ్‌నాయక్

*కొత్తగూడెం, జనవరి 11 - ప్రభాతవార్త:*



సింగరేణిలో సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ సభ్యత్వం కోసం సర్క్యులర్ జారీ చేయాలని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ అన్నారు. గత నెల 9వ తేదీన రాయ్‌పూర్‌లో నిర్వహించిన సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల 6వ సమావేశంలో ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకోవడం జరిగినది. ఈ సమావేశంలో ఏ కారణంతోనైనా ఇప్పటివరకు సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ(మాడిఫైడ్) స్కీమ్‌లో సభ్యులుగా చేరని, అర్హత ఉన్న వారందరికీ ఈ స్కీములో చేరేందుకు మరో అవకాశం ఇవ్వాలని తీర్మానించారు. దీని ఫలితంగా కోల్ ఇండియా యాజమాన్యం గత నెల 23వ తేదీన సర్క్యులర్ విడుదల చేసింది. ఈ సర్క్యులర్ ద్వారా రూ. 60,000 చెల్లించి ఈ స్కీమ్‌లో సభ్యులుగా చేరడానికి అవకాశం కల్పించారు. అయితే, సింగరేణి యాజమాన్యం ఇంతవరకు ఈ సర్క్యులర్‌ను జారీ చేయకపోవడం వల్ల ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఈ కారణంగా, కోల్ ఇండియా సర్క్యులర్‌ను పరిగణలోకి తీసుకుని, సింగరేణి యాజమాన్యం వెంటనే సర్క్యులర్ విడుదల చేయాలని కోరుతున్నాము. ఈ నేపథ్యంలో, పదవీవిరమణ పొందిన సింగరేణి కార్మికులలో సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ స్కీమ్‌లో చేరని వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఇప్పటికే సగం డబ్బులు చెల్లించి రూ.5 లక్షల స్కీమ్‌లో ఉన్నవారు మిగిలిన డబ్బులు చెల్లించి రూ.8 లక్షల స్కీమ్‌లో సభ్యత్వం పొందాలని సూచిస్తున్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రైతుల అభివృద్ధికి పెద్దపీట

*పాల్వంచ టౌన్, జనవరి 11 - ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే రాష్ట్ర రైతాంగ అభివృద్ధికి పెద్ద పేట వేస్తున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పినపాక నియోజకవర్గం పరిధిలోని పగిడేరు లో డీసీఎంఎస్ ద్వారా నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కొత్వాల సందర్శించారు. తూకం వేయు విధానం, తూర్పార పట్టడం, లారీ ల ద్వారా ధాన్యం రవాణా విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేపట్టి తిరిగి వారికి రుణాలు ఇస్తున్నదన్నారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర చెల్లిస్తూ సన్నబియ్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన వారికి క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ గా ఇస్తున్నదన్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర ఇస్తూ దళారీల నుండి రైతులను కాపాడుతున్నదన్నారు. త్వరలోనే రైతు భరోసా 12 వేల రూపాయలు ఎకరానికి ఇవ్వనున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పగిడేరు మాజీ సర్పంచ్ తాటి భిక్షం, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్న, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంక్షేమసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



*కొత్తగూడెం టౌన్, జనవరి 11 - ప్రభాతవార్త:*
సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమసంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేతుల మీదుగా శనివారం హైదరాబాద్ ఎస్సీ ,ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఆవిష్కరించారు. సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం 140/2018, 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ని ఆవిష్కరణ చేసి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఆంతోటి నాగేశ్వరరావు, జిమ్మిడి మల్లేష్, సెంట్రల్ కమిటీ మెంబర్ బందెల విజయేందర్, బత్తుల వెంకటేశ్వర్లు సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్, మోర రమేష్ కుమార్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, డేగల ప్రవీణ్ శ్రీరాంపూర్ వైస్ ప్రెసిడెంట్, ఉట్ల గణేష్, మొగిలి పాక రవి, నక్క సుమన్ ఆరేపల్లి హరీష్ ఆర్ జి వన్ ఏరియా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

## - జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని





*కొత్తగూడెం టౌన్, జనవరి 11 - ప్రభాతవార్త:*
క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని న్యాయవాదుల సంఘం అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ అన్నారు. రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రకాశం స్టేడియం గ్రౌండ్ లో గెట్ టు గెదర్ లెజెండ్స్ క్రికెట్ పోటీలలో రెండో రోజు పోటీలను టాస్ వేసి ప్రారంభించారు, కాసేపు బ్యాటింగ్ చేసి క్రీడాకారులను అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆటలకు వయస్సుతో సంబంధం ఉండదని ఈ టోర్నమెంట్ ద్వారా నిరూపితమైందన్నారు ప్రతీ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా జరగడం గొప్ప విషయమన్నారు. క్రికెట్ పోటీలు నిర్వహించడం ప్రస్తుత తరుణంలో అంత ఆషామాషీ విషయం కాదని పేర్కొన్నారు. మొదటి మ్యాచ్ పుష్ప రాజ్ లెవెన్ జట్టుకి, సన్ రైజర్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న సన్ రైజర్స్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 62 పరుగులు చేయగా పుష్ప రాజ్ లెవన్ జట్టు 6 ఓవర్లలోనే 63 రన్స్ చేసి గెలుపొందారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా పుష్ప రాజ్ టీం బ్యాట్స్ మెన్ ట్రాఫిక్ ఏస్.ఐ నరేష్ కు సీనియర్ న్యాయవాది పలివెల సాంబశివరావు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ట్రోఫీ అందజేశారు. తర్వాతి మ్యాచ్ లో ఎన్ఎంసిసి వర్సెస్ ఎంసిసి జట్ల మధ్య జరగగా ఎంసిసి జట్టు గెలుపొందారు. ఎంసిసి జట్టు కెప్టెన్ సూర్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా ట్రోపి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ సేవా సంస్థ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్, లింగేశ్, బి.శ్రీను, బండి విజయ్ భాస్కర్, దుషాంత్, జంగా శ్యామ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మాచినేనిపేటతండాలో చోరీ

*జూలూరుపాడు, జనవరి 11 - ప్రభాతవార్త:*
మండలంలోని మాచినేని పేట తండాకు చెందిన మాలోత్ రాజ్య, మాలోత్ సోమ్లా, మాలోత్ కరుణలు ఈ నెల 10వ తేదీన కూలి పనులకు వెళ్లి పనులు ముగించుకొని, సాయంకాలం ఇంటికి వచ్చి చూడగా, తమ ఇళ్ళల్లో గల ఇనుప బీరువాలలో నుండి ఎవరో గుర్తు తెలియని దొంగలు, సుమారు రెండున్నర తులాల బంగారాన్ని, సుమారు 53 తులాల వెండిని దొంగిలించుకుని పోయినారని, దొంగల ఆచూకీ కనుగొనవలసిందిగా మాచినేనిపేట గ్రామానికి చెందిన మాలోతు సోమ్లా ఫిర్యాదు ఇవ్వగా జూలూరుపాడు ఎస్సై రవి కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేసినారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో సంక్రాంతి సంబురాలు



*రుద్రంపూర్, జనవరి 11 - ప్రభాతవార్త:*
సంక్రాంతి పంటల పండుగ అని, ఇది కులమతాలకు అతీతంగా రైతన్నలకు సంఘిభావం తెలుపుతూ అందరు జరుపుకోవలసిన పండుగ అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శనివారం కొత్తగూడెం మునిసిపాలిటీ లోని 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్, రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంట దిగుబడి ఇంటికి తెచ్చుకుని కొత్త ఆశలు, ఆశయాలతో నూతన జీవితానికి నాంది పలుకుతూ రైతన్నలు జరుపుకునే పండుగ సంక్రాంతి అని, ఇది కులమతాలకు అతీతంగా అందరూ జరుపుకొనవలసిన పండుగ అని అన్నారు. మనందరికీ అన్నం పెట్టే రైతన్నను మనమందరం గౌరవించాలని, ప్రతి విషయంలోనూ వారికి పెద్ద పీట వేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల మీద చేసిన ప్రసంగాలు, ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయులు సరస్వతి, శిరీషా, లక్ష్మీప్రసన్న, సల్మా, అనితా, నుసరత్, ఖాజా, విజయలక్ష్మి, నీలా , లతీఫా తదితరులు పాల్గొన్నారు.

## లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ జయప్రదం చేయండి



*ములకలపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:*
కామ్రేడ్ లెనిన్ శతజయంతి ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా కమిటి సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని జగన్నాధపురం గ్రామంలో వర్ధంతి సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ 2024 జనవరి 21నాటికి మార్క్సిస్ట్ మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతుందని అన్నారు. ఈ సందర్భంగా సంవత్సర కాలంపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలని, రచనలను అద్యయనం చేయాలని, సభలు, సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు. ఈ క్రమంలో ఈనెల 21న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభలో మాస్‌లైన్ పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకులు ప్రసంగాలు ఉంటాయని అన్నారు. కావున ఈ సభకు విప్లవ అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యర్రగొర్ల రామారావు, నకిరికంటి నాగేశ్వరావు, ప్రజా సంఘాల నాయకులు బజ్జూరి రాజేశ్వరావు, రవికూటి కృష్ణ, పలగాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాలను నిర్భయంగా రాయడం అభినందనీయం...

### - క్యాలెండర్ ఆవిష్కరణలో మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్



కొత్తగూడెం క్రైం, జనవరి 11 - ప్రభాతవార్త:

నిజాలను నిర్భయంగా రాయడంలో వార్తాపత్రిక ముందంజలో ఉందని, మంచి మంచి కథనాలతో ప్రజల్లో మరింతగా దూసుకుపోతోందని మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ అన్నారు. వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను శనివారం ఆయన చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజాభిప్రాయాన్ని గ్రహించడంలో వార్తాపత్రిక చురుకైన పాత్ర పోషిస్తుందని అన్నారు. మెరుగైన సమాజం కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువచ్చే విధంగా తద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని ఆ దిశగా వార్తాపత్రిక కృషి అభినందనీయమని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలబడుతున్న ఈ పత్రికకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అద్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు, కుమార్ యాదవ్, రాజేందర్ యాదవ్, వేముల వినయ్, వార్తా జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్, ప్రతాప్,

## ఆహ్లాదకరంగా ముగిసిన సంక్రాంతి ముగ్గుల పోటీలు



చుంచుపల్లి, జనవరి 11 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చుంచుపల్లి మండలంలోని బాబుక్యాంప్ గ్రామపంచాయతీ దుర్గారాసి లక్ష్మీ వెంకన్న దంపతుల అద్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు విజయవంతం గా ముగిశాయి. విజేతలకు దుర్గారాసి లక్ష్మీ, వెంకన్న దంపతులు బహుమతులు అందచేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్, ప్రముఖ విద్యావేత్త చౌదరి,చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బాబుక్యాంప్ మాజీ ఉపసర్పంచ్ పొలమూరి శ్రీనివాస్, కొత్తగూడెం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జమలయ్య, ప్రముఖ వ్యాపారవేర్త చావా శ్రీనివాస్, మద్దెల శివ కుమార్, ఎన్కే నగర్ మాజీ సర్పంచ్ సుగుణ రాంజీ దంపతులు, ఎన్కే నగర్ మాజీ ఉపసర్పంచ్ యాంద్ర మహేష్, సీనియర్ జర్నలిస్ట్ లోగాని శ్రీనివాస్, చుంచుపల్లి మండల కౌన్సిల్ సభ్యుడు బాబ్జి, బాబుక్యాంప్ సిపిఐ నాయకులు అల్లాకొండ కోటి, జోగా అమ్ములు, కాలనీ వాసులు మరియు డీవీకే యూత్ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## మున్నూరు కాపులు ఐకమత్యంతో ముందుకు సాగాలి



పాల్వంచ టౌన్, జనవరి 11 - ప్రభాతవార్త:

మున్నూరు కాపు కులస్తులు ఎలాంటి విభేదాలు లేకుండా ఐకమత్యంతో ముందుకు సాగాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం పినపాక నియోజకవర్గం పరిధిలోని మణుగూరులో నూతనంగా నిర్మించనున్న మున్నూరు కాపు కళ్యాణ మండపానికి శంకుస్థాపన సందర్భంగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తో పాటు కొత్వాల పాల్గొన్నారు. మున్నూరు కాపు నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ... మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించి, సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు. మున్నూరు కాపులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని అందుబాటులో ఉండి వారికి తన వంతు సహకారం అందిస్తానని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు .

## నారాయణపురం రండి...!

### - సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ పై మంత్రి పొంగులేటి అసంతృప్తి

### - కల్లూరు మండలం నారాయణపురానికి ఆదివారం వచ్చి కలవాలని సిబ్బందికి ఆదేశాలు..



కొత్తగూడెం, జనవరి 11 - ప్రభాతవార్త:

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచలోని సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాల్వంచ పర్యటనకు శనివారం వచ్చిన ఆయన కాసేపు విశ్రాంతి తీసుకునేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎంఎల్ఏలతో కలిసి గెస్ట్ హౌస్ కు వచ్చారు. ఈ సందర్భంలో అక్కడ సిబ్బంది చేసిన ఏర్పాట్లను చూసి అసహనం వ్యక్తం చేశారు. గదులు శుభ్రంగా లేకపోవడం, నిర్వహణలో లోపం ఉండటంతో అక్కడ ఉన్న సిబ్బందిని పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయాన్నే కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలోని తన నివాసానికి సింగరేణి గెస్ట్ హౌస్ నిర్వహణ అధికారులు, సిబ్బంది అందరూ రికార్డ్స్ తీసుకుని హాజరు కావాలని ఆదేశించారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## సెంట్రల్ కమిటీ సెక్రటరీలుగా ఎన్నికైన వారికి సన్మానం



రుద్రంపూర్, జనవరి 11 - ప్రభాతవార్త:

జేవీఆర్ఓసీ ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ "నీలపాల రామారావు, సీనియర్ ఐఎన్టీయూసీ నాయకులు "రావి నాగేశ్వరావు" కు వారి కష్టాన్ని, వారు యూనియన్ పరంగా చేసిన కృషి ని గుర్తించి ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీలో "సెంట్రల్ సెక్రటరీ" గా స్థానం కల్పియటం జరిగింది. సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఉద్యోగులు అందరూ ఘనంగా సన్మానం చేశారు. తమపై నమ్మకం తో ఈ యొక్క సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను జనక్ ప్రసాద్ సెక్రటరీ జనరల్, మినిమమ్ వెజ్ బోర్డు చైర్మన్ , త్యాగరాజన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ,ఆల్బర్ట్ జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ సెక్రటరీ బట్టి విక్రమార్క, జాయింట్ సెక్రటరీ నాగప్రకాష్, సీనియర్ నాయకులు చెన్నకేశవరావు, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసార్ల సమ్మయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి కిషన్ రావు, మురళి కృష్ణ,రఫి దావుద్, కొమరయ్య, రాజేందర్, శ్రీకాంత్,మోహిన్, కలవల శ్రీను, పోశం శ్రీనివాస్, సత్యనారాయణ, వెంకటస్వామి,కట్ల కృష్ణ,మంగళగిరి శ్రీను, రాజు, కరీమ్,శ్రీను, రాంచందర్ రాజయ్య, ట్ర రావు,షరీఫ్, రమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సమావేశం



కొత్తగూడెం, జనవరి 11 - ప్రభాతవార్త:

సింగరేణి కార్పొరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈ నెల 26వ తేదీన జరిగే 76 వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లపై శనివారం సింగరేణి ప్రధాన కార్యాలయములో జిఎం(పర్సనల్) వెల్ఫేర్అండ్ ఆర్ సి కే.శ్రీనివాస రావు సమీక్షించారు. కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్, మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులతో చర్చించారు. 76వ గణతంత్ర దినోత్సవ సెంట్రల్ వేడుకలు జరుపుకొనుటకు కావలసిన ఏర్పాట్లు కార్పొరేట్ ఏరియా సెక్యూరిటీ, సివిల్, ఈ ఎం, ట్రాన్స్పోర్ట్, ఫైనాన్స్ మరియు మెడికల్ డిపార్ట్మెంట్ల అధికారులను ఆదేశించారు. ముఖ్య అతిధిగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పాల్గొంటారని, కొత్తగూడెం పట్టణం లోని వివిధ పాఠశాలల విధ్యార్ధులు చేసే కవాతు వందనం, మార్చ్ ఫాస్ట్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని , వేడుకలలో పాల్గొనే ఉత్తమ ఉద్యోగులు, సింగరేణీయులు వారి కుటుంబ సభ్యులకు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారని వారికి ఎటువంటి అసౌకర్యం కలుగ కుండా ఏర్పాట్లు చేసి ఈ 76వ గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేసి, తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, ఏజిఎం (ఈ ఎం) రాజీవ్ కుమార్, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్, ఎస్ఈ(ఈ ఎం) రామ శేషయ్య, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, ఫైనాన్స్ మేనేజర్ రాజేశ్వర రావు, డివై.పిఎం శివ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యం.డి. జాకీర్ హుస్సేన్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఏ వర ప్రసాద్, ఇతర అధికారులు, పర్సనల్ సిబ్బంధి పాల్గొన్నారు.

# సిరిపురం జూనియర్ కళాశాలకు మహర్ధ

### నూతన భవన నిర్మాణానికి రూ.5 కోట్లు నిధులు మంజూరు చేసిన ..భట్టి

మధిర జనవరి 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంజూరు చేశారు. మేరకు అధికారికంగా శనివారం జీవో విడుదల చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిపురం గ్రామంలో పర్యటించిన సందర్భంగా ఆయన దృష్టికి స్థానిక నాయకులు శిథిలావస్థలో ఉన్న కళాశాల భవనం విషయాన్ని ప్రస్తావించిన క్రమంలో ఇచ్చిన హామీ మేరకు మాట నిలుపుకొని రూ ఐదు కోట్లను మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తెలిపారు. నిధుల మంజూరు విషయమై పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిపురం గ్రామానికి అభివృద్ధి పనుల కింద కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడంతో పాటు, సోలార్ విద్యుత్తు పైలెట్ ప్రాజెక్టు కింద గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇవి కాకుండా గ్రామానికి సంబంధించి స్థానిక నాయకులు అడిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి డిప్యూటీ సీఎం సానుకూల స్పందనతో ఉన్నారని తెలిపారు. కాగా శిథిలావస్థతో దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ప్రభుత్వ కళాశాల భవనానికి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామ కమిటీ నాయకులు చీదిరాల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి



లక్ష్మారెడ్డి, దుంప వెంకటేశ్వర్ రెడ్డి, పాటిబండ్ల సత్యంబాబు, వనమా పిచ్చయ్యలతో పాటు పూర్వ విద్యార్థి సంఘం నాయకులు శీలం చెన్నారెడ్డి, జీవి, కనకపుడి, లాలయ్య గ్రామానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నిడమానూరు వంశీ కృష్ణ ,అద్దంకి రవికుమార్ పట్టణ బిట్రా ఊద్దండయ్య కర్నాటీ రామారావు ఐలూరి సత్యనారాయణరెడ్డి ఓబుల లక్ష్మారెడ్డి పగిడిపల్లి డేవిడ్ ఆదిమూలం శ్రీనివాసరావు బండారు నరసింహారావు ఉప్పుగంటి పుల్లయ్య మైలవరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ఇన్స్యూరెన్స్ చెక్కు లబ్దిదారులకు పంపిణీ

## 6 గ్యారంటీల అమలుకై ఉద్యమిద్దాం

బోనకల్. ప్రభాతవార్త,,:

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన నాగేంద్రబాబు ఇటీవల మరణించగా వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటం తో పార్టీ ఇన్స్యూరెన్స్ ద్వారా మంజూరైన 200,000/ లక్షల రూపాయల చెక్కును శనివారం నామిని(సతీమణి) పౌనిక కు అందజేయడం జరిగింది. మండలంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరాలి..మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ



ఇంచార్జ్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినప్పటికీ 6 అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశపెట్టిన అటువంటి రైతుబంధు, దళిత బంధు, రైతు బీమా, రుణమాఫీ, కెసిఆర్ కిట్టు, కళ్యాణ్ లక్ష్మీ ,అనేక సంక్షేమ పథకాలను నిలిపివేసినదని, వారు ఎన్నికలలో చెప్పిన ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా మాయ మాటలతో ప్రజలను మోసగించారని ఇలాంటి దుర్మార్గమైనటువంటి ప్రభుత్వాన్ని ఎండగట్టి వారికి బుద్ధి రావాలంటే స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటితే అప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి వచ్చి ఆరు గ్యారెంటీల అమలుకై ప్రయత్నం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరిని ప్రజలలోకి తీసుకెళ్లి ఎండగట్టి స్థానిక సంస్థలలో గులాబీ పార్టీ సత్తా ఏంటో చూపించాలని దాని కొరకే కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం ...

చింతకాని జనవరి 11 ప్రభాత వార్త...

.గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇనుకుల సూరారెడ్డి తెలిపారు మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో 14 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి తలపెట్టిన సిసి రోడ్లకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఇనుకొండ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామీణ అభివృద్ధికి డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఎనలేని కృషి చేస్తున్నారని కొనియాడారు గ్రామాలలో సిసి రోడ్లు వేసేందుకు వందల కోట్ల రూపాయలు భట్టి విక్రమార్క చొరవతో నిధులు విడుదలవుతున్నాయని తెలియజేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు భట్టి విక్రమార్క ప్రాముఖ్యతనిస్తున్నారని అందుకు అనుగుణంగా కోట్ల రూపాయలు సిసి రోడ్లకు మంజూరి చేయిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి తో పాటు ఆరు సంక్షేమ పథకాలతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక ఎన్నికల్లో విజయం సాధించి భట్టి విక్రమార్కకు కానుకగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు మార్కెట్ కమిటీ ఖమ్మం మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ మాజీ ఎంపిటిసి ఒర్సు వీరభద్రం, నాయకులు వంగూరి రమేష్ ఇన్చార్జిలు తూము కోటేశ్వరరావు, బందేలా నాగార్జున, కూరపాటి రాము ఎస్.కె పాషా షేక్ మజీద్ , ఎస్.కె మదర్, పెనుగొండ వెంకన్న, పప్పుల రామారావు, బోయిన సంధ్య, గాయం మణికుమారి, నకులూరు సొందు, పంచాయతీ కార్యదర్శి రవి ప్రసాద్, పాల్గొన్నారు

# గౌడ్ సోదరుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## . కాటమయ్య కిట్టులు పంపిణీ లో మడుపల్లి వెల్లడి..

.చింతకాని జనవరి 11 ప్రభాతవార్త .

..గౌడ్ సోదరుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు మండల పరిధిలోని రేపల్లెవాడ ,లచ్చగూడెం ,చింతకాని ,గ్రామాలకు చెందిన గౌడు కులస్తులకు శనివారం ప్రభుత్వం ద్వారా మంజూరైన కాటమయ్య కిట్టులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మడుపల్లి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో గౌడ్ కులస్తుల బాధలను వారు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని కాటమయ్య కిట్లు మంజూరు చేయటం హర్షించదగిన విషయం అన్నారు రాష్ట్రవ్యాప్తంగా గౌడు కులస్తులందరికీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో స్టేట్ కాటమయ్య కిట్ల కో ఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు బీసీ వెల్ఫేర్ మేనేజింగ్ డైరెక్టర్ నరసింహారావు ఎక్స్చేంజ్ ఎస్సై కే సాయిబాబు చింతకాని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షేక్ పాషా నాయకులు మజీద్ , మడుపల్లి నాగేశ్వరరావు ఆయా



గ్రామాల గౌడ్ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయికి ఎదిగిన బాణాపురం గ్రామవాసి సింగర్ నాగసాయి

ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ మండలం బాణాపురం గ్రామవాసి సింగర్ నాగసాయి చిన్నతనం నుండి చదువుతో పాటు నటన పాటలు పాడటం అలవర్చుకున్నాడు. గత 22 సంవత్సరాలుగా అమ్మ మాటే తన బాటగా చేసుకొని, ఆధ్యాత్మిక ప్రయాణం చేస్తూ భక్తిగీతాలు పాడడంలో తనకంటూ ఒక వరవడిని అలవర్చుకొని , ఎన్నో కష్టాలను నష్టాలను అవరోధాలను దాటుకొని నేడు 12 గంటలపాటు నిర్విరామంగా భజన భక్తి



గీతాలు లైవ్ ఆర్కెస్ట్రా సహకారంతో "సోలోగా" ఆలపించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించి రెండు ఇంటర్నేషనల్ రికార్డ్స్ (జీనియస్ బుక్, వండర్ బుక్) సొంతం చేసుకోవడం జరిగిందని ప్రముఖ భక్తి గీతాలు గాయకులు నాగసాయి హర్షం వ్యక్తం చేశారు, కళారంగంలో రచయితగా, గాయకుడిగా, సినీ నటుడిగా ప్రశంసలు అందుకుంటున్న నాగసాయి మరింత ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు, ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసి విజయవం తం చేసిన సినీ తారలకు, రాజకీయ ప్రము ఖులకు, కళాపోషకులకు, ప్రేక్షక దేవుళ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# చిన్నారి సమ్రీన్ ను ఆశీర్వదించిన ప్రెస్ క్లబ్ సభ్యులు....



చింతకాని జనవరి 11 ప్రభాత వార్త....

మండల పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షేక్ బోధల్ల్ బి, సిలార్ సాహెబ్ దంపతుల కు చెందిన మనవరాలు చిన్నారి సమ్రీన్ శనివారం చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు హాజరై ఆశీర్వదించారు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి గార్లపాటి రమేష్ , పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఒర్సు వీరభద్రం, గాంధీనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంగూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మదర్ సాహెబ్, పాత్రికేయులు అలవాల వెంకట నరసయ్య షేక్ లాల్ సాహెబ్, నసీమా తదితరులు పాల్గొన్నారు.

# కేజీబివి, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో తాత్సారం తగదు

బోనకల్. ప్రభాతవార్త,,

కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నాడు కెజీబివి ఉపాధ్యాయులతో మధ్యాహ్న భోజన సమయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మరియు సమ్మె సందర్భంలో కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రులు ఇచ్చిన ఆర్థికేతర హామీలను నెరవేరుస్తూ జీవోలు జారీ చేయాలని, మంత్రివర్గ ఉప సంఘం కూడా కేజీబీవీ ఎస్ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలపై చర్చించి త్వరగా నివేదిక ఇచ్చి కేజీబీవీ ఎస్ఎస్సి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ,పేస్కేల్ వర్తింప చేయాలని నైట్ డ్యూటీలను తగ్గించాలని, కేర్ టేకర్స్ ను నియమించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని, మరణించిన ఉద్యోగుల స్థానంలో కారణ్య నియామకానికి అవకాశం ఇవ్వాలని, వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వారికి ఇచ్చిన హామీ మేరకు వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కేజీబీవి ఎస్ ఓ సక్కుబాయి, టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కార్యదర్శి పీ.రాణి, లావణ్య, మరియమ్మ, చంద్రకళ, మేరి, తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ పోటీలను ప్రారంభించిన మల్లు నందిని

బోనకల్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో శనివారం పది మండలాల స్థాయి క్రికెట్ పోటీలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని అభినందించారు. క్రికెట్ బ్యాట్ పట్టుకొని బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆటలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని అన్నారు. వారితో పాటు వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# సమాజ హితమే మా అభిమతం

**-గిరిజన గ్రామాలకు మెరుగైన వసతులు కల్పించాలి**

**-ఆదివాసీలకు కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చెయ్యాలి**

**-ఆదివాసీల అభివృద్ధి కి కృషిచేస్తా**

**-హైకోర్టు అడ్వకేట్ సిహెచ్.సతీష్ కుమార్**



చర్ల, ప్రభాతవార్త :

ఏజన్సీ ప్రాంత ప్రజల సంక్షేమం వారి అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తామని సమాజ హితమే మా అబిమతం అని అందుకు అనుగుణంగానే మాతాత చింతలచెర్వు వెంకటాద్రి మా నాన్న సివికే రావులు నిరంతరం కృషిచేసారని వారి బాటలలోనే మీము ప్రజా శ్రేయస్సు లక్షంగా కృషిచేస్తామని అన్నారు. మండలంలో తిమ్మిరిగూడెం గ్రామంలోని డెబ్బై కుటుంబాలకు ఇరవై వేల రూపాయల విలువ గల రగ్గులు నిత్యవసర కూరగాయలు అందజేసారు.ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివాసీ గ్రామాలలో తనకు తోచిన సాయం అందించడం పరిపాటు అందులో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస అదివాసీలకు అన్నిరకాల సౌఖర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం వారికి అవసరమైన కులధృవీకరణ పత్రాలు అందించడంలో అడ్డంకులు కల్పిస్తున్నారని అన్నారు.ఇప్పటికే ఈ విషయంపై హైకోర్టు లో పిల్ వేయడం జరిగిందని ఆదివాసీలకు కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చెయ్యాలని అదేశాలు వచ్చాయని వాటిని పరిశీలించి అధికారులు అదిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ తడికల లాలయ్య ఆదర్శ రైతు కొవ్వూరి వెంకట్రావు యూత్ నాయకులు చీమకుర్తి సాయిచరణ్ ( పండు ) కిషోర్ సీనియర్ పాత్రికేయులు ప్రభుదాస్ గిరి రుద్రకుమార్ కిరణ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను ధీరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-వనవాసీ వార్షికోత్సవ సభలో ప్రవచన కర్త రాకా**




చర్ల, జనవరి 11, ప్రభాతవార్త :

ఆదివాసీలను ధీరులుగా తీర్చిదిద్దాలన్నదే వనవాసీ కళ్యాణ పరిషత్ లక్ష్యమని ప్రముఖ ప్రవచన కర్త, సీనియర్ జర్నలిస్ట్, రాకాలోకం అదినేత రాకా సుధాకర్ అన్నారు. శనివారం చర్ల లోని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ది నిలయం 12వ వార్షికోత్సవ కార్యక్రమం కు సర్వజన వక్తగా హాజరయి ప్రసంగించారు. దేశ స్వాతంత్రం లోనూ ఆదివాసీ నాయకులు కీలక పాత్రపోషించి అశువులు బాసిన విషయాన్ని గుర్తుచేసారు. కాని కొన్ని స్వార్ద శక్తులు వారిని విభజించి పాలిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఇటువంటి కుట్రలను చేదించే పనిలో వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రయత్నిస్తోందని తెలిపారు. ఆదివాసీలను ఉన్నతులుగా తీర్చిదిద్దే యత్నంలో ప్రతి ఒక్కరూ కలసి రావాలని పిలుపు నిచ్చారు. దేశాన్ని, పది కోట్ల వనవాసీల శక్తి సామర్ధ్యాలను పెంపొంపచేయాలని కోరారు. వనవాసీ కళ్యాణ పరిషత్ దక్షణ క్షేత్ర సంఘటనా కార్యదర్శి తాడేపల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ.. 246 ఆవాసాలను ఏర్పాటు చేసి గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, ఇందులో 38 మంది బాలికల ఆవాసాలు ఉన్నట్లు తెలిపారు. ఈ విద్యాలయాలలో 9 వేల మందికి పైగా మారుమూల గ్రామాలకు చెందిన విద్యార్దులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. సిఐ రాజువర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కులమతాలను అతీతంగా వ్యవహరించి దేశాభివృద్ధికి కృషి చేయాలన్నారు. చదువుతోనే అబివృద్ది చెందుతారని, ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించాలన్నారు. మారుమూల గ్రామాలు నేటికీ అభివృద్ధి జరగలేదని, జర్నలిస్ట్ లు, గ్రామ పెద్దలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధి లో కీలకభూమిక పోషించాలన్నారు. వనవాసీ విద్యార్దుల క్రమ శిక్షణ తనను ఎంతో ఆకట్టుకున్నదని అన్నారు. కార్యక్రమంకు విశిష్ట అతిదిగా హాజరయిన గుంటూరు తులసీ సీడ్స్ జనరల్ మేనేజర్, వనవాసీ కళ్యాణ పరిషత్ కు రూ.30 లక్షల విలువ చేసే స్దలం అందచేసిన జవ్వాది కోదండ రాంబాబు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్దుల క్రమ శిక్షణ తనను ఎంతో ఆకట్టుకున్నదని అందుకే తనకు తోచిన సహాయం అందచేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. బాలికలకు కూడా విద్య ఎంతో అవసరమని వారికి కూడా విద్య అందించే దిశగా సంస్దల ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్దులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందచేసారు. కార్యక్రమంలో ఎస్ ఐ నర్సి రెడ్డి, ట్రైనీ ఎస్ ఐ విజయసింహారెడ్డి, వనవాసీ ప్రాంత సహ సంఘటనా మంత్రి షహమీర్ శ్రీనివాస్, తెలంగాణ ప్రాంత నిలయాల సహ నిలయ ప్రముఖ్ ఆకారపు లక్ష్మణ్, ఏఎస్పి రాష్ట్ర మహిళా అద్యక్షురాలు కుంజా రమాదేవి, పూజారికాంకేర్ సర్పంచ్ మజ్జి శోభన, డాక్టర్ పాల్వంచ జగన్, అమ్మిన శ్రీనివాసరాజు, గొంది శోభన్, తాటి పాపారావు, పెద్దాడ ఆశాలత, మల్లాది సుబ్రహ్మణ్యం, కోరం సూర్యనారాయణ, జవ్వాది మురళీకృష్ణ, గోగికార్ రాంలక్ష్మణ్, వేములపల్లి ప్రవీణ్, గొంది ప్రసన్న, స్వరూప రాణి, రమాదేవి, శ్రీదేవి పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో అంబురాన్నంటిన సంక్రాంతి సంబరాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలంపట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాని అంటాయి. సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యత విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా భోగిమంటలు వేసి రంగవల్లి పోటీలు నిర్వహించి చిన్నారులకు భోగి పండ్లు పోసి గాలి పతంగిలు ఎగిరేసి ఉత్సాహ వాతావరణంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ బాబు, మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన ఘడియలను మకర సంక్రాంతిగా



పిలుస్తారని ఇటువంటి మకర సంక్రాంతి దేశానికి వెన్నుముక్కగా నిలిచే రైతుల పండగగా గౌరవించాలని కోరారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక ప్రాంతాలలో ఈ సంక్రాంతి సందర్భంగా అనేక రకాల క్రీడాలు నిర్వహించి మన సంస్కృతి సంప్రదాయాలను నేటితరం యువతకు తెలిసే విధంగా కృషి చేస్తారని గుర్తు చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన ప్రతి వేడుక విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. అనంతరం నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలలో విద్యార్థిని విద్యార్థులు ఆడి పాడి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో. డైరెక్టర్ మాగంటి సాయి సూర్య, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యూఇరా జాన్సన్ కిడ్స్‌లో ఆకట్టుకున్న సంక్రాతి సంబరాలు

ఖమ్మం విద్యా విభాగం జనవరి 11, ప్రభాత వార్త:



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నగరంలోని న్యూఇరా జాన్సన్ కిడ్స్ పాఠశాలలో శనివారం సంక్రాంతి వేడుకలను శోభాయమానంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. పూర్తి పండుగ వాతావరణం తలపించేలా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో చేసిన కోలాట నృత్యలతో రావడం చూపరులను ఆకట్టుకుంది. మూడురోజుల పండుగలో మొదటి రోజైన భోగి వేడుకలో చిన్నారులపై భోగిపండ్లు పొసి ఆశీస్సులందించారు.



విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులు ఆకట్టుకున్నాయి. అంతరిస్తున్న పల్లె సంస్కృతి చూసి చిన్నారులు ప్రత్యేక్ష అనుభూతి చెందుటకు ఈ విధమైన వేడుకను నిర్వహించునట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యాక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్‌లో అంబురాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు

సారపాక, ప్రభాతవార్త :




బూర్గంపహాడ్ మండలంలోని సారపాక లో గల బ్రిలియంట్ కాలనీలో ఉన్నటువంటి బ్రిలియంట్ విద్యాసంస్థలలో సంక్రాంతి సందర్భంగా ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాల హెడ్మిసెస్ స్వర్ణ కుమారి మొదటిగా నర్సరీ, ఎల్కేజీ విద్యార్థులకు భోగి పళ్ళు పోశారు. అనంతరం జరిగిన రంగోలి పోటీలలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సంక్రాంతి పండగ ఉట్టిపడే విధంగా ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకునేలా ఉన్నాయి. అనంతరం రంగోలి లో విజయం సాధించినటువంటి వారికి మొదటీ, ద్వితీయ, తృతీయ బహుమతులను బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎన్.ఆర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పండుగను మన సంస్కృతీ సంప్రదాయాలను మర్చిపోకుండా మా విద్యార్థుల తో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తల్లిదండ్రులు ప్రతి పండగ యొక్క గొప్పతనాన్ని తెలియజేసి విద్యార్థుల్లో అవగాహన కలిగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నులపండుగగా కూడారై మహోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శనివారం ధనుర్మాస ఉత్సవంలో భాగంగా కూడారై మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వేదపండితుల సమక్షంలో కన్నులపండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 108 గిన్నెలలో ప్రత్యేకంగా తయారు చేసిన పాయసాన్ని స్వామివారికి నివేదన చేసి అనంతరం వచ్చిన భక్తులు అందరికి అందజేశారు. అనేక మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించి గోదా అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.




# విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి

**ఉత్తమవిద్యార్థి భవితకు దిశా నిర్దేశం**

**ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు**

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సతీమణి నిషిత శర్మ**

*క్రైమ్ ఖమ్మం జనవరి 11వ ప్రభాతవార్త :*

ఉత్తమ విద్యతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సతీమణి కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పాఠశాల చైర్ పర్సన్ నిషిత శర్మ ఆకాంక్షించారు



శనివారం ఈ పాఠశాల 30 వార్షికోత్సవం ఆహ్లాదకర వాతావరణంలో ఘనంగా జరిగింది తొలుత ఆమె జ్యోతి ప్రజ్వలన చేసారు అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్దేశిత ప్రణాళికలను అనుసరించాలన్నారు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి నవ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు వారి జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదని పాఠ్యాంశాలను బోధించడం కాకుండా జీవితంలో ఎదురయ్యే పరీక్షలను సైతం ఎదుర్కొని ఎందుకు సిద్ధం చేస్తారన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి ఏటుకూరు సోమశేఖర శర్మ ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యతో తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని కొమ్ము చేయకుండా మంచి పేరు ప్రతిస్తులు తీసుకురావాలన్నారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ దంపతులు ఆహ్లాదంగా వీక్షించారు విద్యార్థులు చేసిన దృశ్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు సాంప్రదాయ దుస్తులు ధరించి జానపద కళ రూపాలను ప్రదర్శన తీరు ఆకట్టుకున్నాయి చదువుతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్మీ రిజర్వ్ ఏసీపీలు నరసయ్య సుశీల్ సింగ్ ఆర్ఐ కామరాజు స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి శోభతో కళకళలాడిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల

*ఖమ్మం, విద్యా విభాగం జనవరి 11, ప్రభాత వార్త:*



సంక్రాంతి పర్వదిన శోభతో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల శనివారం కళకళలాడింది. తెలుగు లోగిళ్లలో ప్రధానమైన పెద్ద పండుగ సంక్రాంతి పర్వదిన సంబురాలు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆనందోత్సవాలతో నిర్వహించారు. తెలుగుదనం , సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రకృతి పండుగ సంక్రాంతి ని పాఠశాల విద్యార్థులు హుషారుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగింటి పర్వదినాలలో సంక్రాంతి పర్వదినానికి ప్రముఖ ప్రాధాన్య స్థానం ఉందన్నారు. చిన్నారుల నుంచి మొదలుకొని అన్ని వయసులవారు సంక్రాంతి సంబరాలలో పాల్గొని కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా అందరూ కలిసిమెలిసి ఈ ప్రకృతి పండుగను జరుపుకునే సాంప్రదాయం అనాదికాలం నుంచి ప్రతి ఒక్కరిని చైతన్యం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 11, ప్రభాత వార్త:*



శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించు కొని ముందుగానే చిన్నారుల కేరింతల నడుమ, హరిదాసుల ఆటపాటలతో, భోగిమంటలతో అంభరాన్నంటేలా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, బొమ్మల కొలువు, పిండి వంటకాలతో పాటు విద్యార్థుల హరిదాసుల వేషధారణలు, గంగిరెద్దుల ఆటలు మన సంస్కృతి, సాంప్రదాయలతో అందరిని ఆకట్టుకున్నాయి. బంతిపూలు, చెఱుకు గడలు, మామిడి తోరణాలతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంక్రాంతి వేడుకలకు అద్భుతమైన వేదికగా మారింది.

సంక్రాంతి సంబరాలలో స్కూల్ 2డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ సూర్యభగవానుడు మకరరాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా , గ్రామాలలో రైతుల వ్యవసాయం సమృద్ధిగా జరిగి కొత్త పంటలు ఇంటికి వచ్చినందున భోగి, మకరసంక్రాంతి , కనుమని జరుపుకుంటామని అన్నారు. 2డైరెక్టర్ కొండా కృష్ణవేణి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ లో న్యూఇరా విద్యార్థుల ప్రతిభ

*ఖమ్మం విద్యా విభాగం జనవరి 11, ప్రభాత వార్త*



52వ రాజ్య స్థైర్య బాల వైజ్ఞానిక్ ప్రియదర్శిని 2024 (సైన్స్ ఫేర్) ఎస్.వి.కే.ఎమ్.ఎస్ ఎన్.ఎమ్. ఐ.ఎమ్.ఎస్ స్కూల్, పోలేపల్లి గ్రామం, జడ్చర్ల మండలం, మహబూబ్నగర్ జిల్లా లో 7,8,9వ తేదీలలో నిర్వహించారు. అందులో వివిధ పాఠశాలల నుండి 1000 కి పైగా ఎగ్జిబిట్స్ ప్రదర్శనకు వచ్చాయి. ఆరు విభాగాలలో ఈ ప్రదర్శన నిర్వహించబడినది. అందులో సహజ వ్యవసాయం విభాగంలో న్యూఇరా విద్యా సంస్థలకు చెందిన వివాన్ స్కూల్ విద్యార్థిని బి. ఐశ్వర్య మరియు మిత్ర బృందం రూపొందించిన సాంకేతికతతో సహజ వ్యవసాయం అనే ప్రాజెక్టుకు రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి లభించింది. ఈ ప్రాజెక్టులో పురుగు మందులు వాడకుండా ఎక్కువ పంటను ఎలా ఉత్పత్తి చేయాలి మరియు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగింతి మెరుగైన ఉత్పత్తి సాధన ప్రక్రియ లో రైతుకు సహకారం అందించే విధంగా రూపొందిచబడిన ప్రాజెక్టు ప్రదర్శనలో భాగంగా పలువురి మన్ననలు పొందింది. రాష్ట్రస్థాయిలో ఇంతటి ప్రతిభను కనబరచి వినూత్న ఆవిష్కరణను రూపొందించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ఐ.వి. రమణారావు, డైరక్టర్ డా పి. భూమేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం ద్వారా భూసారం మరింత పెరుగుతుంది అని, పంటలు కాలుష్యం కాకుండా ఉంటాయని, అందుకే ప్రభుత్వాలు కూడా ఈ సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాయి అని తెలిపారు. ఈ పద్దతితో పండించిన పంటలో 40 శాతం యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయని తెలియజేశారు.

## టూ టౌన్ పోలీస్ స్టేషన్లో సైబర్ కేసు నమోదు

*క్రైమ్ ఖమ్మం జనవరి 11 ప్రభాతవార్త ;*

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో సైబర్ క్రైమ్ తొలి కేసు నమోదయింది సర్కిల్ ఇన్స్పెక్టర్ బొమ్మెర బాలకృష్ణ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి నగరంలో ని ఓ బాధితుడు కి సైబర్ కేటుగాళ్లు నుండి ఫోన్ నెంబర్ కు మెసేజ్ వచ్చింది ఒకటి వచ్చిందని మెసేజ్ రాగానే ఫిర్యాదు పార్సల్ వారికి మెసేజ్ చేయ దం జరిగింది ఆ సందర్భంగా వీడియో కాల్ చేసి క్యాష్ గిఫ్ట్ చూపించి లాటరీ తగిలిందని మీకు 67 లక్షలు వస్తాయని నమ్మించారు రూ:20,000 చెల్లిస్తే ఆ లాటరీ అమోంట్ మీకు పంపిస్తానని చెప్పి మోసగాళ్లు విడతల వారీగా బాధితురాలవద్ద నుండి విడతల వారీగా నాలుగు లక్షల 24000 మోసం చేసి తీసుకోవడం జరిగింది ఇట్టి విషయంపై టూ టౌన్ పోలీస్ కేసు నమోదు చేసి చర్చ్ చేస్తున్నారు

## ఆంగోతు లచ్చు దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్ నేతలు

*రఘునాథపాలెం జనవరి 11 ప్రభాత వార్త*



రఘునాథపాలెం మండలం సూర్యతండా గ్రామం బిఆర్ఎస్ నాయకులు ఆంగోతు లచ్చు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి శితి రవికిరణ్, మండల అధ్యక్షులు వీరునాయక్.లచ్చు గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ చైర్మన్ లక్షణ్ నాయక్,తుమ్మలపల్లి మోహనరావు,సూర్య,వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల జిపిఎస్ కంట్రోల్ రూమ్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 11 ప్రభాత వార్త*



ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో వాహనాలు యొక్క జిపిఎస్ వెహికల్ మానిటరింగ్ కోసం ఏర్పాటు చేస్తున్నటువంటి కంట్రోల్ రూమ్ మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య శనివారం పరిశీలించడం జరిగినది వెహికల్ మానిటరింగ్ ఎలా చేస్తారు అనే విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## వి.వి. పాలెం గ్రామంలో కాటమయ్య కిట్స్ పంపిణీ

*రఘునాథపాలెం జనవరి 11 ప్రభాత వార్త*

రఘునాథపాలెం మండలం వివి పాలెం గ్రామంలో అర్హులైన గౌడ సోదరులకు కాటమయ్య కిట్స్ ను ఎక్సైజ్ ఎస్ఐ జయ శ్రీ, సోషల్ వెల్ఫేర్ అధికారి నీలిమ అలాగే ఎక్సైంజి..సిబ్బంది పాల్గొని అర్హులైన వారికి అందించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి గౌడ నాయకులైన "మోకు దెబ్బ" రాష్ట్ర కార్యదర్శి తోలుపునూరి దానయ్యగౌడ్.గౌడ నాయకులు పోతగాని పుల్లయ్య.ఉర్లుగొండ వీరయ్య.పోతగాని నాగరాజు, గువ్వల వెంకటేశ్వర్లు.బొబ్బిళ్ళ శ్రీను, దావా ముత్యాలరావు.చిట్టి మోదు శేఖర్ పంది బిక్షం.చేబ్రోలు ఖాళీ.ఉయ్యాల రామారావు.చిట్టి మోదు కృష్ణ.రెడ్డిమల్ల వెంకన్న.. ఉర్లగుండ శివ.. పోతగాని గోపాల్ రావు (బీసీకాలనీ).పోతగాని సత్యం. పోతగాని గోపాల్.వడ్డే బోయిన సురేష్. తోలుపు నూరి కళ్యాణ బాబు పాల్గొన్నారు.






## అన్నింటా రైతులకు ప్రాధాన్యత

**-మణుగూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11 :*



మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. అన్నింటా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందన్నారు. ప్రతి ఒక్క రైతు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని క్వింటా సన్నధాన్యానికి రూ.500 రాష్ట్రప్రభుత్వం బోనస్ ఇస్తుందని, ఈ బోనస్ ద్వారా రైతులకు లబ్ధిచేకూరుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం ఏ రాష్ట్రంలో లేనివిధంగా రైతు రుణమాఫీ చేసి రైతుల కష్టాలను తీర్చిందన్నారు. రైతులు ఎవరూకూడా మధ్యవర్తులను నమ్ముకొని ధాన్యాన్ని వేరేవారికి అమ్ముకొని నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాటి భిక్షం, సరెడ్డి రవి, స్వరూప, వెంకన్న చిరంజీవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సలెంట్‌లో సంక్రాంతి సంబురాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11 :*



మణుగూరు పట్టణంలోని పైలట్ కాలనీ నందు ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తుంగా సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. అందమైన ముగ్గులు వేసి, మామిడి తోరణాలు, కట్టి, బొమ్మల కొలువు ఏర్పాటు చేసి బోగిమంటలు వేసి పాఠశాలను అంకరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్లు వేసి అందమైన ముగ్గులు అందరిని అకట్టుకున్నాయి. అనంతరం ఇటీవల రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో మణుగూరు ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ నమూనా జాతీయస్థాయికి ఎంపికైన సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఎక్స్ లెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ షరీఫ్, చైర్మన్ యూసఫ్‌షరీఫ్, డైరెక్టర్ యాకూబ్‌షరీఫ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాంటిసోరిలో సంక్రాంతి సంబురాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11 :*



మణుగూరు పట్టణంలోని మాంటిసోరి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ శ్రీ సత్యభాస్కర హై స్కూల్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తుగా సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. అందమైన ముగ్గులు వేసి, మామిడి తోరణాలు కట్టి, బొమ్మల కొలువు ఏర్పాటు చేసి పాఠశాలను అంకరించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి గాలిపటాలు ఎగరవేశారు. ప్రిన్సిపాల్ ఐజాక్ థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నికులాలకు పెద్దపీట

**మీఅందరి ఆశీస్సుల వలన భారీమెజార్టీతో గెలిచా**

**- మణుగూరు మున్నూరుకాపు సంఘ కమ్యూనిటీ హాల్‌కు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11 :*



రాష్ట్రప్రభుత్వం అన్నికులాలకు, మతాలకు పెద్దపీట వేస్తుందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పేద ప్రజలకు అందించేవిధంగా కృషిచేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలో రూ.50లక్షల వ్యయంతో నిర్మించే మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం కమ్యూనిటిహాల్‌కు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో రోజుల మున్నూరు కాపుల కల నెరవేరిందని, శుభాదినాల్లో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాన చేసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అన్నికులాల మద్దతుతో, మీఅందరి ఆశీస్సులతో భారీమెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి కులం ఐక్యంగా ఉండాలని, అన్నికులాలు అభివృద్ధి చెందాలనేదే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అన్ని వర్గాల్లో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తానని అన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని, వారిజీవితాల్లో కొత్తవెలుగులు నిండాలని కోరుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. మణుగూరులో మున్నూరు కాపు సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరగా పూర్తి అయ్యే వరకు తన పూర్తి సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. అనంతరం ఆసంఘం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మణుగూరు తహాసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వన్నం కృష్ణ మోహన్, కార్యదర్శి గాండ్ల సురేష్, వలసాల వెంకటరామారావు, గోపిశెట్టి శివయ్య, పూజారి చందు, గాజుల రమేష్ కుమార్, పూర్ణచందర్‌రావు, తూపూడి శ్రీను, చరణ్, పీఆర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి11 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బంగ్లాస్ కాలనీల్లో ప్లంబర్‌గా పనిచేసే వెంకటనారాయణకు ఎడమ చేతి వేళ్లకు గాయం కావడంతో ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో శనివారం ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా రూ 18 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, ఎస్వోటూ జీఎం డి. శ్యామ్ సుందర్, డీజీఎం (పర్సనల్) ఎస్. రమేష్, డీవై ఎస్ఈ పాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి వేడుకలు

*పినపాక ప్రభాత వార్త, జనవరి 11*

మండల పరిధిలోని బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు పాఠశాల నిర్వాహకులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. మామిడాకు తోరణాలు, బంతి చామంతుల గూభలింపులు, రంగు రంగుల ముగ్గులు, ముగ్గుల్లో గొబ్బిళ్ళు, కొత్త బియ్యం కలపోతలు, సాంప్రదాయానికి అద్దం పట్టే వస్త్రధారణలో పిల్లలు సాంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా గత దశాబ్ద కాలంగా నిర్వహిస్తున్న ఎక్సలెంట్ భాష హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు అంబరానంటాయి. వేడుకలలో భాగంగా విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించగా విద్యార్థులు రంగు రంగులతో చక్కని కళాత్మకమైన ముగ్గులు వేసి అలరించి, సంబరాలు జరుపుకున్నారు. సంక్రాంతి పండుగ, ముత్యాల ముగ్గుల , గంగిరెద్దుల సందళ్లు , భోగి పండుగ ప్రాముఖ్యత గురించి ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ యూసఫ్ షరీఫ్ విద్యార్థులకు తెలియజేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండి ఖాదర్, ఎండి యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండి యాకూబ్ షరీఫ్, నర్సారెడ్డి, బండారు బండారు నరేంద్ర , ప్రిన్సిపాల్ అంకం సురేష్, సీనియర్ ఉపాధ్యాయురాలు వలసల మోహన్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*సారపాక, జనవరి 11,ప్రభాతవార్త:*

బూర్గంపాడు మండలం సారపాకలోని సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో 199798వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోనున్నారు. 27 సంవత్సరాల క్రితం పదో తరగతి పూర్తి చేసుకొని వివిధ వృత్తుల్లో స్థిరపడిన అందరూ ఈ సమ్మేళనంలో పాల్గొననున్నట్లు పూర్వ విద్యార్థి, ఇరవెండి మాజీ ఎంపిటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ తెలిపారు. ఉదయమే పాఠశాలలో కలుసుకునే విద్యార్థులు పాత అనుభూతులు పంచుకోవడానికి వేదిక సిద్ధమైందని వివరించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## రాజీవ్నగర్ గ్రామంలో మౌలిక వసతులను కల్పించాలి

**పాయం కు సిపిఐ వినతి**

*బూర్గం పహాడ్, జనవరి 11,ప్రభాతవార్త:*

ఉప్పుసాక గ్రామ పంచాయితీ పరిధిలోని రాజీవనగర్ గ్రామస్తులతో కలిసి సిపిఐ మండల కార్యదర్శి ముమ్వ వెంకటేశ్వరరావు, సిపిఐనాయకులు సబ్కా నాగేశ్వరరావులు మణుగూరులోని ప్రజాభవన్ నందు ఎంఎల్ పాయం వెంకటేశ్వర్లును శనివారం కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ నగర్ గ్రామం ఏర్పడి దాదాపు 35 సంవత్సరాల పైబడి వస్తున్న, ఇప్పటి వరకు వారికి త్రాగునీరు గాని, రోడ్లు గాని, కరుంటు గాని లేకపోవడం చాలా దౌర్భాగ్యమని అన్నారు. గిరిజన సమస్యల పరిష్కారంలో ఐటిడిఏ వ్యవస్థ నిర్వీర్యం చెందిందని అన్నారు. కూత వేటు దూరంలో ఉన్నటువంటి గిరిజన గ్రామాలకు కూడా ఇంత వరకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ఐటిడిఏ వ్యవస్థవిఫలం చెందిందని ఎద్దేవా చేశారు. ఐటిడిఏలో ఉద్యోగులు నెలసరి జీతాలతో నెలకు ఒక గ్రామాన్ని అభివృద్ధి చేయవచ్చు అన్నారు. శ్రీరాంపురం ఎస్టి గ్రామానికి 30లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం మంజూరు చేయించారని, వారికి బూర్గంపాడు మండల సమితి సిపిఐ తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే రాజీవ్నగర్ గ్రామస్తులకు కూడా వారి మౌలిక వసతులు సాధనలో ఎంఎల్ ప్రత్యేక చొరవ చూపించాలని కోరారు. సానుకూలంగా స్పందించారని త్వరలోనే ఆ గ్రామాన్ని సందర్శించి, వారికి మౌలిక వసతులు సాధనలకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల సిపిఐ నాయకులు నాగేశ్వరరావు, రాజీవనగర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# టేకులపల్లిలో జోరుగా సిండికేట్ దందా

**.కావలసిన మద్యం బెల్ట్ షాపులకు సరఫరా....**
**పట్టించుకోని ఎక్సైంజ్ అధికారులు**
**బీరుపై 30 రూపాయలు, ఒక్క కోటర్ పై 25 రూపాయల అదనంగా దోపిడి....జిల్లాలోనే టాప్**

*టేకులపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగ వచ్చింది సిండికేటు వ్యాపారస్తులకు సిరులు తెచ్చి పెడుతుంది . మండల వ్యాప్తంగా మద్యాన్ని తరలిస్తున్నారని అధికార యంత్రాంగం మాత్రం మాకు ఎటువంటి సంబంధం లేదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు సిండికేటు వ్యాపారస్తులపై అధికార యంత్రాంగంపై మండల ప్రజలు మండిపడుతున్నారు. ఒక్క కోటర్ పై సిండికేటుగాళ్లు అదనంగా 25 రూపాయలు తీసుకుంటూ... ఒక బీరుపై 30 రూపాయలు అదనంగా సామాన్య ప్రజలకు సైతం నిలువ దోపిడీకి పాల్పడుతున్నారని దీనికి అధికార యంత్రాంగం ఎంతగానో సహకరిస్తుందని మండల ప్రజలు మద్యం ప్రియులు అధికార యంత్రాంగం పై ఆసహనాన్ని వ్యక్తపరుస్తున్నారు. సంక్రాంతి పండుగ పెద్ద పండుగ అవడంతో ప్రతి ఇంట్లో ముక్క చుక్క లేనిదే ఉండదని దీన్ని అదునుగా తీసుకుంటున్న సిండికేటుగాళ్లు మద్యం బాటిల్ పై అధిక





ధరలను పెంచి కేవలం మూడు నాలుగు రోజుల్లో 40 నుండి 50 లక్షల వరకు దండుకుంటున్నారని మద్యం ప్రియులు మండల ప్రజలు అంటున్నారు. ఎక్సైంజ్ శాఖ అధికారులకు ముడుపులు చెల్లుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి... సిండికేట్ వ్యవస్థలో మండల వ్యాప్తంగా బెల్ట్ షాపులకు వారి సరఫరా చేస్తున్న అధికార యంత్రం చోద్యం చూస్తుందని ఆరోపణలు ఉన్నాయి. మద్యం ప్రియులకు కావలసిన బ్రాండ్లు బెల్ట్ షాపులో లభ్యంఆవడంతో మందుబాబుల జీవులకు చిల్లులు పడుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఒక లెక్క టేకులపల్లి మండలంలో సిండికేట్ ఒక లెక్క వ్యవహరిస్తుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికార యంత్రాంగం మాత్రం వారికి రావలసిన ముడుపులు అందడంతో కిక్కురుమనకుండా సైలెంట్ గా ఉంటున్నారని మండల ప్రజలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. ఈ సిండికేటు వ్యవస్థ వలన మద్యం ప్రియులు ఎంతో నష్టపోతున్నామని సిండికేటు వ్యవస్థ లేకుండా అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు వేడుకుంటున్నారు. మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో బెల్ట్ షాపులు వెలిశాయని వారు కోటర్ పై మరో 20 రూపాయలు అదనంగా మొత్తం 60 రూపాయలు ఒక్క కోటర్ పై చెల్లిస్తున్నామని మద్యం ప్రియులు ఆ సహనాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం నిద్ర అవస్థ నుండి మేల్కొనకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మండల యువకులు అధికార యంత్రాంగాన్ని హెచ్చరిస్తున్నారు. ఈ సిండికేట్ దోపిడీని అరికట్టి మండలంలో మందుబాబుల ఆవేదనలు పట్టించుకోవాలని కోరుతున్నారు. ఇది కేవలం అధికార యంత్రాంగం సహాయ సహకారాలతో సిండికేటు గాళ్ల చెలరేగిపోతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

*ఇల్లందు అర్బన్ ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్ 129 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, కార్మికులు ఉన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడే వారే మున్సిపల్ కార్మికులన్నారని ఇలా ప్రజల ,కోసం పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం గత పాలకవర్గాల తప్పిదమన్నారు. ఈరోజు ఎల్లన్న భవనంలో తెలంగాణ ప్రగతిశీలామున్సిపల్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ ఆధ్వర్యంలో మహాసభకు ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ..... ఈనెల 19న మహబూబాబాద్ లో జరిగే తెలంగాణ మున్సిపల్ రెండో మహా సభను జయప్రదం చేయాలన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వవలసి ఉండగా కేవలం 15,600 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నది అన్నారు మేడే కానుక కేవలం శానిటేషన్ కార్మికులకే ఇవ్వటం ఇంజనీర్ విభాగం వాటర్ సప్లై కార్మికులకు మేడే కానుక ఇవ్వకపోవడం కరోనా కష్టకాలంలో కూడా పారితోషకం 5,000 వేల రూపాయలు,వాటర్ సప్లై కార్మికులకు ఇవ్వకుండా వివక్ష చూపిందన్నారు. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వాటర్ సప్లై కార్మికులందరికీ కూడా మేడే కానుక ప్రకటించిన వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 19 ఆదివారం నా మహబూబాబాద్న్ లో జరిగే మున్సిపల్ రెండో మహాసభ పేరాల కట్టయ్య భవన్ లో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసి ఐ, ఏరియా కమిటీ నాయకులు మాట్ల శ్రీను మున్సిపల్ రాష్ట్ర నాయకులు చెడుపాక కుమార్, బోయపోతుల వెంకన్న, వాటర్ సప్లై అధ్యక్షులు మహేష్, సంపత్, టాటా మ్యాజిక్ కార్యదర్శి రాజేష్, జలంధర్ రెడ్డి, వీరస్వామి కొమరయ్య శంకర్ రాజు పాల్గొన్నారు.

## సింగరేణి సేవాసమితి సమీక్ష సమావేశము

*ఇల్లెందు అర్బన్ జనవరి11( ప్రభతవార్త )*

ఇల్లందు 24 ఏరియా సేవా సమితి శిక్షణ కేంద్రంలో సమీక్ష సమావేశము శనివారం ఏర్పాటు చేసారు. ఈ సమవేశం లో సేవా అధ్యక్షురాలు విసం రమ సేవా సమితి మెంబెర్స్ సేవా సమితి ట్రైనర్స్ పాల్గొన్నారు. అనంతరము 2025 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా విసం రమ సింగరేణి సేవా సభ్యులు సేవా ట్రైనర్స్ ని ఉద్దేశించి మాట్లాడుతూ నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని అన్నారు అలాగే వృతి శిక్షణ తరగతులను పరివేక్షిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 202425 ఆర్థిక సంవత్సరానికి గాను ఇల్లందు ఏరియా సేవా సమితి ద్వారా ఓసి ప్రభావిత ప్రాంతాల నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాది అవకాశాలపై చర్చించారు. ఆసక్తి గల నిరుద్యోగ్య మహిళలకు, టైలరింగ్, మగ్గం, భ్యుటి షియాన్, కోర్సులతో పాటుగా ప్రస్తుత మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులను ఎంపిక చేసుకొని వాటిని నేర్చుకొనుటకు ఆసక్తి గల అభ్యర్థులను ఎంపిక చేయాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని తమ తమ వృతులలలో నైపుణ్యత అందుపుచ్చుకొని స్వయం ఉపాది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీజిఎం పర్సనల్ జీవి మోహన్ రావు సేవా సమితి కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సాయి స్వరూప్ సేవా కార్యదర్శి సులక్షణ, ఇతర సేవా సమితి సభ్యులు ట్రైనర్లు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ

*ఇల్లెందు అర్బన్ జనవరి 11( ప్రభాత వార్త*

)ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు జి.యం కార్యాలయం లో ముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించడం జరిగినది.ఈ సందర్భముగా డి.జి.యం.( పర్సనల్) జి.వి.మోహన్ రావు, కెఒసి ప్రాజెక్ట్ అధికారి గోవిందా రావు లు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా కోయగూడెం ఉపరితల గని నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగులవారసులకు వారి కుటుంబ సభ్యుల సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## చైర్మన్ ను సన్మానించిన ఆటో కార్మికులు..

*ఇల్లందు, జనవరి 11, ప్రభాత వార్త:*

మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ఈనెల 26వ, తేదీతో ముగియనుంది. దీనిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావును స్వేచ్ఛ టాటా మ్యాజిక్ డ్రైవర్లు, హెల్పర్లు శనివారం స్వీట్లు తినిపించి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న స్వచ్ఛ ఆటో డ్రైవర్లు, సిబ్బంది ఎంతో శ్రమకోర్చి పనిచేసి మున్సిపాలిటీ అనేక అవార్డులు గెలుచుకునేలా చేశారన్నారు.



నాకు పూర్తి సహకారం అందించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. డ్రైవర్లు రామారావు, రాజేష్, రాజన్న మాట్లాడుతూ తమను సొంతమనుషుల్లాగ చూసుకొని సహకారం అందించారని చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల పాలకవర్గంలో 30 మందికి పైగా డ్రైవర్లు, హెల్పర్లకు ఉపాధి కల్పించదంపట్ల సంతోషం వ్యక్తం చేస్తూ పాలకవర్గానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సూచనలు, సలహాలతో తడి, పొడి చెత్త వేరు చేయడంలో ఇబ్బందులు లేకుండా పనిచేయగలిగామని తెలిపారు. జాతీయస్థాయిలో అవార్డు ఇల్లందుకు వస్తుందని ఊహించలేకపోయామని వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇల్లందు మున్సిపాలిటీకి గౌరవం దక్కేల పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగ, పద్మ, సంపత్, రెడ్డి, సాల్మన్, రమ, విజయ, వాణి, మహేష్, నాగమణి, మల్లయ్య, నాగ స్వామి తదితరులు ఉన్నారు.

## ఘనంగా కైట్స్ ఫెస్టివల్.. మార్గదర్శిని స్కూల్లో ముగ్గుల పోటీలు



*. ఇల్లందు, జనవరి 12, ప్రభాత వార్త:*

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మార్గదర్శిని హైస్కూల్లో శనివారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలను నిర్వహించారు. విద్యార్థులు పతంగులు ఎగురవేస్తూ ఆనందంగా గడిపారు.



అనంతరం విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ యాదగిరి రాంబాబు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

నారాయణ హై స్కూల్లో ముగ్గుల పోటీలు... సంక్రాంతి పురస్కరించడం పట్నంలోని ఎమ్మార్జీ నారాయణ హై స్కూల్లో శనివారం విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఒంగోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం లక్కీ డీప్ విజేతలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, అష్రాఫ్, ఆర్తి, సౌందర్య, రేష్మ, పద్మావతి, హయేషా, రహిమ, అశ్విని ఉన్నారు.

## మీ అవసరాలను తీర్చడంలో సంతృప్తి ఉంది.
### పండుగ తర్వాత రోడ్డు వేయించే బాధ్యత శ్రీనన్నది



దమ్మపేట రూరల్, జనవరి 11, ప్రభాతవార్త :

ఈ గ్రామంలో పల్లెనిద్ర చేసిన రోజు మీరడిగిన కనీస వసతులు నాకు ఇంకా గుర్తుకు ఉన్నాయి గనుకనే , మీ అవసరాలను తీర్చగలిగే అవకాశం ఉండటంతో నాకు ఎంతో సంతృప్తి కలిగిందని శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయన వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డిలతో కలిసి కొం పూసుకుంట, కటుకూరు గ్రామాలలో పర్యటించారు. మూడు కల్వర్టు పనులకు4.18 లక్షల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందని అన్నారు. పి.వి.టి.జి గ్రామాలకు 30 సంవత్సరాల కాలంలో జరగని అభివృద్ది పనులను నేను ఎంఎల్ఏ గా ఉన్న సమయంలో జరగడం ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపారు. మంత్రి తుమ్మల చొరవతో పూసుకుంట గ్రామానికి రహదారి సౌకర్యం, కల్వర్టులు, కృసి చేశానని తెలిపారు. ఈ ప్రాంతంలో పల్లెనిద్ర చేసిన సమయంలో మీరు కోరిన కోర్కెలు తీర్చడం కోసం నా పరిధిలో ఉన్న పనులన్నింటిని చేశానని పేర్కొన్నారు. మాట ఇచ్చిన ప్రకారం వ్యవసాయ మంత్రి తుమ్మల ను కోరగా ఈ రోజు ఇంతటి మంచి కార్యక్రమం చేసుకుంటున్నామని అన్నారు.

### రాఘవ కనస్ట్రక్షన్ చొరవతో పండుగకు రోడ్లు వేయిస్తా

అటవీశాఖాధికారులతో మాట్లాడి వారి నుండి క్లియరెన్స్ సర్టిఫికెట్ పొందిన తర్వాత రాఘవ కనస్ట్రక్షన్ ద్వారా రోడ్డు వేయిస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారని , ఈ సభ ద్వారా వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని జారే అన్నారు.ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా ఈ మారుమూల ప్రాంతానికి బ్రిడ్జి నిర్మించే అవకాశం నాకే దక్కిందన్నారు.

### కార్యసాధకుడు మీ ఎంఎల్ఏ : ఎంపి రఘురాంరెడ్డి

ఎంఎల్ఏ జారే ఆదినారాయణ పట్టుదల గల వ్యక్తి, కార్యసాధకుడు అంటూ ఎంపి రఘురాంరెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. మూడు కల్వర్టులకు శంఖుస్థాపనలు చేసిన అనంతరం మాట్లాడారు. జారే తనకు కావలసిన పనిని పట్టువదలని విక్రమార్కుడిలా వెంటాడి చేపించుకుంటాడని గొప్ప కార్యసాధకుడిని అన్నారు. గిరిజన వృద్దులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు,మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, కాంగ్రెస్ నాయకులురావుగంగాధరరావు, కోటగిరి సత్యంబాబు, మద్దిశెట్టి సత్యప్రసాద్, ఎర్రా వసంతరావు,యరగొర్ల రాధాకృష్ణ, పగడాల రాంబాబు, సిహెచ్ యుగంధర్,వాసం శ్రీను, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



కామేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కామేపల్లిలో గ్రామ పంచాయితీ ఉద్యోగులు శనివారం పాలాభిషేకంనిర్వహించారు.గ్రామ పంచాయితీ ఉద్యోగులను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ప్రతి నెల 1వ,తేదీ వరకు వేతనం ఇచ్చేందకు పంచాయితీరాజ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక రాజీవ్‌గాంధీ సెంటర్‌లో సిఎం చిత్రపటానికి గ్రామ పంచాయితీ ఉద్యోగులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ప్రధాన కార్యదర్శి శీలపాక శేషయ్య,నాయకులు అజ్మీర రమేష్ నాయక్, నాగపురి వంశీ, ఏపూరి ఉపేందర్,బోడ వెంకటేష్, తిలక్, రాంబాబు, లక్ష్మణ్, అనంతరాములు, ఇసాక్, చందర్, పాషా,జర్పల హేమ్లా,తిలక్,శ్రీను,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు



అశ్వారావుపేట రూరల్, జనవరి 11 ప్రభాతవార్త:

మండలంలోని పలు పాఠశాలల్లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. పట్టనంలోని గౌతమి స్కూల్,



మండలంలోని లిటిల్‌బర్డ్స్ స్కూల్ పాఠశాలల ఆవరణను పచ్చని తోరణాలతో, పూలతో సాంప్రదాయ బద్ధంగా అలంకరించారు. విద్యార్థులు పలు వేషధారణలతో అలరించారు. రంగు రంగుల గాలిపటాలను ఎగుర వేయడం చేశారు. విద్యార్థులు పలు రకాల ఆకర్షణీయమైన ముగ్గులు వేసి రంగుల అద్దారు. సిబ్బంది పొంగలి చేసి చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. అనంతరం భోగి మంటలు వేసి సంక్రాంతి ఆట పాటలు పాడారు. సంక్రాంతి పర్వదినాన్ని తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పెద్ద పండుగ అని సాంప్రదాయాలను మనం కాపాడుకోవాలని అవగాహన కల్పించారు.

## గుడ్‌న్యూస్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు



అశ్వారావుపేట రూరల్, జనవరి 11 ప్రభాతవార్త:

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని స్థానిక గుడ్‌న్యూస్ స్కూల్‌లో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా విద్యార్థులకు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 31వరకూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గత ఏడాది దేశంలో 5లక్షల వరకూ రోడ్డు ప్రమాదాలు జరిగాయని అందులో 1.50లక్షల వరకూ ప్రాణాలు పోగొట్టుకోగా పలువురు అంగవైకల్యానికి గురయ్యారని అన్నారు. రాష్ట్రంలో 50వేల రోడ్డు ప్రమాదాలు జరిగాయన్నారు. కావున రోడ్డు భద్రతపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తితో ఎదగాలి...

కామేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:



వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తితో యువత ఎదగాలని అఖిలభారత వడ్డేర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు,రేనాటి వీరుడు వడ్డే ఓబన్న 218వ,జయంతి వేడుకలు కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామంలో వడ్డేర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం రాయల రమణయ్య మాట్లాడుతూ.... హక్కుల సాధనకు వడ్డేరలందరూ ఐక్యమత్యంతో పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాయల భాస్కరరావు,వేముల వెంకటనారాయణ, దేవండ్ల రామకృష్ణ, బత్తుల కోటయ్య, బండారి ఎల్లయ్య, చల్ల రవి, చల్ల ఉపేందర్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



అశ్వారావుపేట రూరల్, జనవరి 11 ప్రభాతవార్త:

సంక్రాంతి పురష్కరించుకొని వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించిన ఈ పోటీలకు పలువురు మహిళలు పాల్గొని ఆకర్షణీయమైన,



ఆకట్టుకునే ముగ్గులు వేశారు. వీరిలో విజేతలకు ప్రథమ, ద్వతియ, తృతీయ బహుమతులు అందజేశారు. శ్యామలా జ్యూయలర్స్ వంటిపల్లి నర్సింహారావు సహకారంతో మొదటి బహుమతి శీమకుర్తి రోజా, ద్వితియ బహుమతి దూపకుంట్ల తన్మయి, తృతీయ బహుమతి కొల్లా గోవర్ధినికి ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ బాధ్యులు సత్యవరపు సంపూర్ణ, శీమకుర్తి సుబ్బారావు, భోగవల్లి రాంబాబు, జల్లిపల్లి దేవరాజ్, దేవస్థాన అధ్యక్షులు ముత్తా సుమాకర్, పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు జల్లిపల్లి గుప్త, మోహన్‌రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుక



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త:

మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ ఓబన్న ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు తమ్మిశెట్టి శ్రీను, శివరాత్రి శ్రీరామ్‌మూర్తి, బండారి వెంకటేశ్వరావు, గండికోట సాయిబాబు, వడ్డెర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పొన్నెకల్లు పాఠశాలకు ఉద్యోగుల వితరణ వెల్లువ

కామేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పొన్నెకల్లు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బర్లగూడెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు మాలోత్ బాలునాయక్, హెడ్ కానిస్టేబుల్ మాలోత్ రావోజి నాయక్, ఉపాధ్యాయులు మాలోత్ రామారావు, మాలోత్ రవి,పాఠశాలకు మాలోత్ అమర్‌సింగ్ జ్ఞాపకార్ధంగా వారి కుటుంబ సభ్యులు రూ.15వేలతో స్పీచ్ పోడియంను అందించారు.బర్లగూడెం గ్రామ ఉద్యోగుల సంఘం తరుపున ఉపాధ్యాయులు బానోత్ ఈరునాయక్, బానోత్ పాపాలాల్ నాయక్, రైల్వేకి చెందిన బానోత్ బావ్‌సింగ్ నాయక్ రూ.10వేలు విలువ గల చైర్స్‌ను అందించారు.బి.పాపాలాల్ 10వ తరగతి విద్యార్థులు సాయంత్రం అల్పాహారంకు అయ్యే మొత్తం ఖర్చును అందించారు.అనంతరం వారికి పాఠశాల హెడ్ మాస్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఎంఈవో జి.వెంకట్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, కృష్ణారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను వాహనదారులు పాటించాలి

*కారేపల్లి జనవరి 11 ప్రభాతవార్త*

రహదారి మార్గాల్లో ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని లేకపోతే ప్రమాదాలు జరుగుతాయని కారేపల్లి ఎస్సై ఎన్ రాజా రామ్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి ప్రధాన రహదారి మార్గంలో అంబేద్కర్ సెంటర్ వద్ద శనివారం రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ .ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించుకోవచ్చు. అన్నారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే విషయంలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. అని పేర్కొన్నారు.



నిబంధనలు పాటించేవారు రోడ్లపై సురక్షితంగా ప్రయాణించగలరని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ వాడకూడదని, అలాగే చిన్నారులు, పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో వాహన వేగాలను నిరోధించడానికి, స్పీడ్ బ్రేకర్లు, ఇసుకతో నింపిన డ్రమ్ములు ఏర్పాటు చేస్తున్నామని, తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వ్యక్తిని వెంటనే హాస్పిటల్ కు తరలిస్తే వారి ప్రాణాలు కాపాడిన వారమవుతామని, కానీ చాలామంది ప్రజలు వారి ఉరుకులు పరుగుల జీవితంలో రోడ్డు ప్రమాదం జరిగినా చూసినా కూడా పట్టించుకోకుండా వెళ్లిపోతున్నారని, అందువలనే ప్రభుత్వం గుడ్ సమారిటన్ చట్టం తీసుకువచ్చిందన్నారు. ఈ చట్ట ప్రకారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ఆ సంఘటనతో సంబంధం లేకపోయినా, ఏ ప్రతిఫలం ఆశించకుండా సహాయం చేసిన వారిని గుడ్ సమారిటన్ అంటారని, రోడ్డు ప్రమాదం జరిగిన ఒక గంటలోపు గాయపడిన వ్యక్తిని హాస్పిటల్లో చేర్చిన గుడ్ సమారిటను నగదు బహుమతిగా ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మా రహదారులకు సీసీ ఏర్పాటు చేయండి చినుకు పడితే చిత్తడే

**పేరుపల్లి కెసిఆర్ కాలనీవాసుల గోడు**

*కారేపల్లి జనవరి 11 ప్రభాతవార్త*

గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు అయితే రహదారుల ఏర్పాట్లు విస్మరించడంతో వర్షాకాలం వచ్చిందంటే బురద మయమై నానా అగచాట్లు పడుతున్న దుస్థితి మా రహదారి మార్గాలు బురదమయమై పాదచారులు సైతం నడవలేని దుస్థితిలో ఉన్నాయి మా సమస్యను అర్థం చేసుకొని రహదారి మార్గాలను సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నా వైనమిది దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం పేరుపల్లి గ్రామం పాత కెసిఆర్ కాలనీ 20 కుటుంబాల వాసులు దుర్భర జీవితం అనుభవిస్తున్నారు భారీ వర్షాలు కురిస్తే



ఇళ్లలోకి నీరు చేరి నానా అవస్థలు పడుతున్నారు. కొద్దీ పాటి వర్షం పడిన రోడ్లు అన్నీ బురద మయం అయి నడిచే వీలు కూడా లేకుండా పోతుంది ప్రజాప్రతినిధులు నాయకులు కేవలం కాలనీ వాసులకి పరామర్శలు పలకరింపులు తప్ప పని చేసింది ఏమీ లేదని కాలనీ వాసులు వా పోతున్నారు. వర్షాకాలంలో ఇటీవల బుగ్గ వాగు కు ఒకేసారి వరద ఉధృతంగా రావడంతో కాలనీవాసులు బిక్కుబిక్కుమంటూ పునరావాస కేంద్రాలలో తలదాచుకున్నారు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న మండల అధికారులు రాజకీయ నాయకులు మా సమస్యను పరిష్కరించడం లేదని పలువురు బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనికి తోడు సమీపంలో గల బుగ్గ వాగు ప్రభావం చే వర్షాకాలంలో ప్రాణాల అరిచేతిలో పట్టుకొని జీవించడం పరిపాటయింది కాలనీవాసులు ఇప్పటి కైనా పాత కెసిఆర్ కాలనీ దృష్టిలో పెట్టు కొని సిసి రహదారి నిర్మాణ పనులకు నిధులు మంజూరు తో పాటు కాలనీ చుట్టూ వరద రాకుండా రక్షణ గోడ ఏర్పాటు చేయాలని కాలనీవాసులు వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ను కోరుతున్నారు

# ప్రజాపాలనలోనూ దళితవాడలపై వివక్షేనా...!

**దళితవాడలకు సిసి రోడ్లు అందని ద్రాక్షేనా...? చిన్నమునగాల పంచాయతీలో బగ్గుమన్న సీసీ రోడ్ల నిరసన ...ఎస్సి పాఠశాలకు సీసీ రోడ్డు ఉండకూడదట ...ఇళ్ళకి మాత్రం రోడ్లు కావాలంట...ఇదేం తీరంటూ అడ్డుకుని ప్రశ్నిస్తున్న దళిత ప్రజలు**

*...కొణిజర్ల జనవరి 11ప్రభాత వార్త :*

ప్రజాపాలనలోనూ దళితవాడలపై వివక్షేనా,గ్రామ పంచాయతీల్లో దళితవాడలకు సిసి రోడ్లు నిర్మాణం అందని ద్రాక్షేనా, అంటూ మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణాన్ని దళితులు అడ్డుకోవడంతో వారి ఆవేదన, నిరసనల రూపం లో బగ్గుమాన్నాట్టై ప్రశ్నిస్తున్న తీరుపై ప్రభాత వార్త ప్రత్యేక కథనం.. కొణిజర్ల మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామ పంచాయతీకి కలెక్టర్,ఎంజినరేగా, నిధుల్లో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు మంజూరు కాగా అట్టి నిధులను గ్రామ పంచాయతీలో సిసి రోడ్ నిర్మాణాన్ని అత్యంత సమష్యాత్మక ప్రభావం ఉన్న ప్రాంతాలను వదలి, కేవలం ఒకటి, రెండుమూడు ఇండ్లకు సీసీ రోడ్లు మంజూరు చేయడంతో, శుక్ర, శని వారంలు పనులు జరుగుతుండగా ఇదేం వివక్షని అంటూ ఒక్కసారిగా ఆ గ్రామ దళితులు పనులు జరగకుండా ఆపాలని అడ్డుకుని, తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనుల ప్రతిపాదనలపై అసలు గ్రామ సభ తీర్మానం చేసారా, లేదా, నాయకులు వారి సొంత ఇష్టం వచ్చినట్లు నిర్ణయం చేసారా,అసలు స్థానిక అధికారులు పూర్తి సర్వే జరిపి, ప్రజాభిప్రాయం మేరకు,ప్రతిపదనలు సిద్ధం చేసి పంపినారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ , స్థానిక ఎస్సీ పాఠశాలకు, ఇతర దళిత వాడలకు వెళ్లేందుకు ప్రధాన దారి నిర్మాణానికి సిసి రోడ్లు వేయండని సంవత్సరాలుగా గ్రామసభల్లో కోరి విన్నవించినా కూడా, అట్టి సమస్యను మరుగున పడేసి, అవసరంలేని చోట్లకు రోడ్లు మంజూరు చేయడమేంటని ఆవేదన వ్యక్తపరుస్తూ,నూతన సిసి రోడ్ల నిర్మాణం కొరకు గ్రామంలో నాలుగు ప్రతిపాదిత ప్రాంతాలను ఎంపిక చేయగా అందులో కనీసం ఒక్కటికూడ దళితవాడలకు కేటాయించకపోవడం విడ్డూరమని, ప్రజాపాలన లోను దళితులపై ఇంత వివక్షనా,మా దళితవాడల్లో ప్రజలు ఎవరైనా ప్రాణాపాయంతో ఉంటే అంబులెన్స్ రావాలన్నా కూడా అతి కష్టంగా ఉంటూ, మెయిన్ రోడ్డు కి తీసుకొని రమ్మనే దుస్థితిని ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేసి, ముందు మా దళితవాడల అత్యవసర సమస్యలు పరిష్కారం చేసి, ఆ తర్వాత మిగిలిన సమస్యలపై దృష్టి సారించాలని నాయకులను, అధికారులను వేడుకుంటున్నారు. ఇట్టి విషయమై సీసీ రోడ్ల నిర్మాణ వివరాలను స్థానిక గ్రామ పంచాయతీ అధికారిణిని వివరణ కోరగా శని, ఆదివారాలు సెలవులు ఉన్న కారణంగా వివరాలు తెలుపలేనని, సోమవారం తెలుపుతానని అన్నారు. ఏదీ ఏమైనా అసలు ప్రభుత్వ పథకాలు దారిద్య్రరేఖకు దిగువనున్న ప్రాంతాల వారి అభివృద్ధికి దృష్టి సారించానే ఉన్నత ఉద్దేశాన్ని స్థానిక అధికారులు, నాయకులు మరిచారాని పలువురు విమర్శిస్తున్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ ..

*కొణిజర్ల జనవరి 11ప్రభాత వార్త :*

మండల పరిధిలోగల పెద్ద గోపతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని జిల్లా



వైద్య ఆరోగ్య శాఖధికారిణి డాక్టర్ కళావతిబాయి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమంలు పూర్తిస్థాయిలో (100శాతం)అమలు జరిగే విధంగా కృషి చేయాలని సిబ్బందికి సూచించి,అనంతరం జాతీయ ఆరోగ్య కార్యక్రమంలపై సమీక్ష నిర్వహించి,సిబ్బంది కచ్చితంగా సమయ పాలన పాటించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకొనబడతాయని ఆదేశించారు. తిరుగు పయనంలో అనంతారంలో జరుగుతున్న వాక్సినేషన్ కార్యక్రమంను పరిశీలించడం జరిగింది.

## మండలంలో ఇందిరమ్మ ఇళ్ల "సూపర్ చెక్"

*కారేపల్లి, జనవరి11 ప్రభాతవార్త:*

ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సూపర్ చెక్ కార్యక్రమం మండలంలో ముమ్మరంగా జరుగుతుంది. సింగరేణి మండలం ఎంపీడీవో జి సురేందర్ సూపర్ చెక్ లో భాగంగా శనివారం కారేపల్లి గ్రామంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లను సర్వే చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు అందజేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు.ఇందిరమ్మ ఇళ్ళ యాప్ లో నమోదు చేసిన వివరాలతో, సూపర్ చెక్ సర్వేలో ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలు సరిపోల్చి ఫోటోల రూపంలో నిక్షిప్తం చేయడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే పలు గ్రామాలలో సర్వే నిర్వహించామని, రాష్ట్ర స్థాయి నుంచి 700 లబ్ధిదారుల వివరాలు సూపర్ చెక్ కోసం వచ్చాయని, వాటిలో 400 లబ్ధిదారులను ఇప్పటికే సూపర్ చెక్ సర్వే చేసినట్లు పేర్కొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి



*వైరా, జనవరి11,ప్రభాతవార్త:*

స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వరనయంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి12న జరపబడుతుందని, భారతదేశ అవనత్యంని, సనాతన ధర్మాన్ని, ప్రపంచ నలుమూలల చాటిచెప్పిన మహానీయుడని, ఓటమి అనేది నిరంతరం శ్రమించే శ్రామికులను చూసి భయపడుతుందని, పవిత్రంగా ఉండటం, ఇతరులకు మంచి చేయడమే మతాల యొక్క సారాంశం అని స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత,డైరెక్టర్ సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీద్, చైతన్య, లత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ..సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరించండి

## ఏఐటీయూసీఆధ్వర్యంలో జే వి ఆర్ ఓ సి వద్ద ధర్నా

సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవార్త




సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలను పెంచాలని, ఈఎస్ఐ ను అమలు చేయాలని, సంక్రాంతి పండుగ నేపథ్యంలో తక్షణమే వేతనాలు చెల్లించాలని తదితర సమస్యల పరిష్కారానికై సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ఏఐటియుసి ఆధ్వర్యంలో జేవిఆర్ఓసి కార్యాలయం కాంట్రాక్టు కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం నాడు బారి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మేనేజర్ శ్రీ రాజేశ్వరరావు కి నాయకులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం సత్తుపల్లి ఏరియా కార్యదర్శి ఎస్. సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, గతంలో 18 రోజుల సమ్మె సందర్భంగా అయిన ఒప్పందంలోని పెండింగ్ అంశాలను అమలు చేయాలని, ఆరు నెలల ఈపీఎఫ్ డబ్బులను తక్షణమే చెల్లించి అందరికీ ఈపీఎఫ్ కార్డులు ఇవ్వాలని, సీఎంపిఎఫ్ పాస్బుక్కులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేతనాలను ప్రతినెల సకాలంలో చెల్లించాలని కోరారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఏఐటియుసి అన్ని విభాగాల కాంట్రాల కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలను చేపడుతుందని, అందుకు కాంట్రాక్ట్ కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కామ్రేడ్ జి .వీరస్వామి, కే జి ఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు సత్తుపల్లి ఏరియా నాయకులు యోబు గారు, సూర్యప్రకాష్, భరణి, డి. ప్రసాద్, కాగితపు వెంకటేశ్వర్లు, నరసింహారావు , లక్మి, రాధ, ఏసు, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రామారావు,నాగేశ్వరావు లను సన్మానించిన ఐఎన్టీయూసీ నేతలు

సత్తుపల్లి జనవరి 11 ప్రభాతవా ర్త



జేవిఆర్ ఓసి లో విధులు నిర్వహిస్తున్న ఫిట్ సెక్రెటరీ నీలపాల రామారావు కి అలాగే సీనియర్ ఐ ఎన్ టి ఏ సి నాయకులురావి నాగేశ్వరావువారి యొక్క కష్టాన్ని వారు యూనియన్ పరంగా చేసిన కృషి ని గుర్తించి ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీలో "సెంట్రల్ సెక్రటరీ" గా స్థానం కల్పియటం జరిగింది. ఈ యొక్క సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో ఉద్యోగులు అందరూ శనివారం ఘనంగా సన్మానం చేశారు. ఈ యొక్క సన్మానం చేసినందుకు గాను కార్మిక సోదరుల అందరికి ధన్యవాదములు తెలియజేయండం జరిగింది. అలాగే మా పై నమ్మకం తో ఈ యొక్క సెంట్రల్ సెక్రటరీ పోస్ట్ వచ్చినందుకు గాను జనక్ ప్రసాద్ సెక్రటరీ జనరల్, మినిమమ్ వెజ్ బోర్డు చైర్మన్ , త్యాగరాజన్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్, ఆల్బర్ట్ జనరల్ సెక్రటరీ, కు రామారావు నాగేశ్వరావులు ధన్యవాదములు తెలియజేయండం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమం లో ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ బట్టి విక్రమార్క, జాయింట్ సెక్రటరీ నాగప్రకాష్, ఆ సంఘం సీనియర్ నాయకులు చెన్నకేశవరావు, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాసార్ల సమ్మయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ కోటి, కిషన్ రావు, మురళి కృష్ణ, రఫి దావుద్, కొమరయ్య, రాజేందర్, శ్రీకాంత్, మోహిన్, కల్వల శ్రీను, సత్యనారాయణ, వెంకటస్వామి, కట్ల కృష్ణ, మంగళగిరి శ్రీను, రాజు, కరీమ్, శ్రీను, రాంచందర్ రాజయ్య, డివి రావు, షరీఫ్, రమేష్, పోశం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు పరిశుభ్రంగా ఉంచండి : తుమ్మల

## మంత్రి పర్యటనలో ఆర్డబ్ల్యూస్ శాఖ గైర్హాజరు

## ఆ శాఖ తీరుపై మంత్రి తుమ్మల ఆగ్రహం

సత్తుపల్లి జనవరి 11 ప్రభాత వా ర్త





మారుమూల గ్రామాల్లోని పల్లెలు చెత్తా మురికి అశుభ్రతలతో ఉండకుండా పరిశుభ్రంగా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అయ గ్రామాల పంచాయతీ సిబ్బందికి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. మండలంలోని రామ గోవిందపురం గ్రామంలో నూతనంగా రూ20 లక్షల రూపాయలు అంచనాలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, అనంతరం సత్తుపల్లి జెవిఆర్ పార్క్ ఎదురుగా నూతనంగా రూ 30 లక్షల రూపాయలు నిధులతో నిర్మించిన వివేకానంద కమ్యూనిటీ భవనాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరావు శనివారం ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి తుమ్మల పై విధంగా మాట్లాడుతూ తాను పర్యట నాలో పలు గ్రామాల్లో రోడ్ల వెంట వీధుల్లో చెత్తాచెదారం పేరుకు పోయికనిపిస్తుందని గ్రామాలన్నీ పరిశుభ్రమైన వాతావరణంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావును ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు మంత్రి తుమ్మల సూచించారు. పంచాయతీ బిల్డింగు ప్రారంభోత్సవం అనంతరం రామ గోవిందాపురం ప్రజలు తమకు త్రాగునీటి ఇబ్బంది పడుతున్నామని మంత్రి దృష్టికి తేవడంతో సంబంధిత ఆర్డబ్ల్యూఎస్కా శాఖ అధికారులను ఆరా తీయగా డి ఈ, కానీ ఏఈలు గాని ఎవరో రాకపోయేటప్పుడికి మంత్రి తుమ్మల ఆ శాఖ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి పర్యటన ఉండగా కూడా ఆయా శాఖల అధికారులు డుమ్మా కొట్టడాన్ని తుమ్మల అసహనం వ్యక్తం చేస్తూ ఈ నెల ఆఖరు కళ్ళ ఈ గ్రామ వానికి సంబంధించిన ప్రజలు దాహం తీర్చాలని హాజరైన అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈనెల 26 నుంచి ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా పథకం కొత్త రేషన్ కార్డులు పింఛన్లు తదితర పథకాలు అమలు చేయనున్నట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ గ్రామాల్లోని అధికారులు సైతం వారికి ఈ పథకాలు అందే విధంగా సహకరించాలని తుమ్మల కోరారు. సత్తుపల్లి నియోజకవర్గం కో ఒక చరిత్ర ఉందని అలాంటి చరిత్ర గల సత్తుపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటానికి తాను శక్తి వంచనలేకుండా కృషి చేశాననిఅలాగే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కూడా ఈ నియోజకవర్గం ప్రశాంతంగా ఉండే విధంగా చూడాలని మంత్రి తుమ్మల కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమారకల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేందర్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ రవిబాబు కల్లూరు ఏసిపి రఘు సిఐ టి కిరణ్ మున్సిపల్ చైర్మన్ కు సంపుడి మహేష్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి సిడిపిఓ ఎన్ కనకదుర్గ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు దొడ్డ శ్రీనివాసరావు గాదే చెన్నారావు పింగళి శామ్యూలు కమల్ భాష కౌన్సిలర్ దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మిఅధికారులు అనధికారులుతదితరులు హాజరైనవారిలో ఉన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## జాతీయ గోర్ బంజారా భారత్ రత్న అవార్డు అందుకున్న దశరథ నాయక్



తల్లాడ, జనవరి 11, ప్రభాతవార్త

మండల పరిధిలోని రంగం బంజర్‌కు చెందిన ధర్మసోత్ దశరథనాయక్ జాతీయ గోర్ బంజారా భారత్ రత్న అవార్డుకు ఎంపికయ్యారు. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ నాయక్‌కు సామాజిక, అభివృద్ధి సమైక్య ట్రస్ట్ వారు 2025కు సంబంధించి అవార్డుకు ఎంపిక చేశారు. ధార్మిక గురువు సన్యాసి డాక్టర్ రామ్‌రావు మహరాజ్ బంజార 4వ వార్షికోత్సవం సందర్భంగా సామాజిక సహకారం అందిస్తున్న దశరథనాయక్‌ను ఎంపిక చేసి మహరాష్ట్రలోని మహరాజ్ ఎమ్మెల్యే చేతుల మీదుగా శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మందిర ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో దశరథ నాయక్‌ను సన్మానించి, అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా దశరథనాయక్ మాట్లాడుతూ ఈ అవార్డు తన ప్రతిష్ఠ పెంచేలా ఉందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని అన్నారు.

## డాన్‌బాస్కో పాఠశాలలో ముగ్గుల పోటీలు



తల్లాడ, జనవరి 11, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్థానిక డాన్‌బాస్కో పాఠశాల ఆవరణలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. తల్లాడ మండల చరిత్రలో డాన్‌బాస్కో పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా తొలిసారిగా ముగ్గుల పోటీలు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఈ సందర్భంగా పండుగ యొక్క విశిష్ఠతను నిర్వాహకులు వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులందజేశారు. న్యాయ నిర్ణేతలుగా కూడా డాన్‌బాస్కో యాజమాన్యమే వ్యవహరించింది.

## తల్లాడ ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి బదిలీ

తల్లాడ, జనవరి 11, ప్రభాతవార్త



తల్లాడ ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి ఖమ్మం రూరల్ మండలం ఎంపిఓగా బదిలీ అయ్యారు. తల్లాడ ఎంపిఓగా కల్లూరు ఎంపిఓ వై. సురేష్‌బాబు తల్లాడ రానున్నారు. జిల్లా వ్యాప్తంగా తొమ్మిది ఎంపిఓలకు బదిలీలు అయిన విషయం తెలిసిందే. గత ఆరు సంవత్సరాల నుండి తల్లాడలో ఎంపిఓగా పనిచేస్తూనే అసెంబ్లి ఎన్నికలకు ముందు రఘునాథపాలెం ఎంపిడిఓగా డిప్టేషన్‌పై వెళ్ళి తిరిగి తల్లాడ ఎంపీఓగా వచ్చారు. తల్లాడ ఇంఛార్జి ఎంపిడిఓగా పని చేస్తూ వైరా ఇంఛార్జి ఎంపిడిఓగా కూడా విధులు నిర్వర్తించారు. అయితే ఆమె కొన్ని సందర్భాల్లో ముక్కుసూటిగా వ్యవహరించారనే పేరు ఉంది. ఉన్నతాధికారులు ఏదైనా సమాచారం కోరితే అది పూర్తయ్యే వరకు కింది స్థాయి సిబ్బందితో సమీకరించి పంపే వరకు ఆమె సిబ్బందిపై ఒత్తిడి తీసుకువచ్చేవారు. అలాగే పంచాయితీ అభివృద్ధిలో ఆమె కీలకంగా మారారనడంలో సందేహం లేదు.

# ప్రజల కోసం పనే చేసిన మంచి వ్యక్తి శ్రీను

## -పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):* ప్రజల కోసం పని చేసే మంచి వ్యక్తి పగిడిపత్తి శ్రీను అని, ప్రతి ఒక్కరు పగిడిపత్తి శ్రీనును ఆదర్శంగా తీసుకుని ప్రజల కోసం పని చేయాలని పాలేరు మాజీ శాసనసభ్యుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందరరెడ్డిరెడ్డి వెల్లడించారు. గత ఏడాది క్రితం మృతి చెందిన రాజారామ్‌పేట పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ పగిడిపత్తి శ్రీను సంవత్సరీకను పురస్కరించుకుని కుటుంబసభ్యులు చెరువుమాధారం గ్రామం నందు ఏర్పాటు చేసిన పగిడిపత్తి శ్రీను విగ్రహంను శనివారం ఆయన ఆవిష్కరించారు. అలాగే, ఇటీవల చెరువుమాధారం, నేలకొండపల్లి, ముజ్జుగూడెం గ్రామాలలో మృతి చెందిన శ్రీనివాసరెడ్డి, మంద వెంకమ్మ, సోడెపొంగు భారతమ్మ, దండా చిన్నలక్ష్మయ్య కుటుంబాలను కందాళ ఉపేందర్‌రెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నాచేపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, గొలుసు రవి, ఎండి వాజిద్, నంబూరి సత్యనారాయణ, భూక్య సుధాకర్, ఎస్‌కె.హుస్సేన్, కోటి శ్రీనివాసరావు, కమదన ప్రవీణ్, చాగంటి మధుసూదన్‌రావు, కోదాటి శ్రీనివాసరావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, లింగం యలమంద, మాదాసు ఆదాం, కాసాని వెంకటేష్, కుండా శ్రీనివాసరావు, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, కుక్కల సామేలు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.






నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ప్రశంసనీయం

*నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):* నేటి ఆధునిక సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ప్రశంసనీయమని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని వీరనారి ఐలమ్మ ట్రస్టు అధ్యక్షురాలు, ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని సిపియం కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి కాంతులను అభ్యుదయ భావాలను తెలిపే విధంగా రంగురంగుల ఆకర్షణీయమైన ముగ్గులను వేసి ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శించారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుగ్గవీటి సరళ మహిళలు వేసిన ముగ్గులను తిలకించి ప్రతి ఒక్కరిని అభినందించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలతో పాటు ప్రతి ఒక్కరికి బహుమతులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో బుగ్గవీటి సరళ మాట్లాడుతూ మహిళలు వంటింటికి పరిమితం కాకుండా పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ, తమ ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శిస్తూ, ఉన్నత స్థానాలను చేరుకోవాలని చెప్పారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలంతా సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలని ఆమె పిలుపు నిచ్చారు. ఎన్ జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ సమాజంలో మొట్టమొదటి విద్యావంతురాలు, ఉపాధ్యాయిని, రచయిత్రి, భారతీయ సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలేను ప్రతి మహిళ ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, జిల్లా నాయకులు కొంగర ప్రభావతి, ఐద్వా మండల అధ్యక్షురాలు బలుసు ప్రమీల, నాయకులు కూచిపూడి శ్రీదేవి, ఎన్జీఆర్ ఫౌండేషన్ సభ్యులు వల్లంచెట్ల భాస్కరరావు, కొంగర నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలి

*కూసుమంచి, జనవరి 11 (ప్రభాతవార్త) :* ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శనివారం మండలకేంద్రంలోని చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనలపై ట్రైనీ ఎస్సై ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రతిఒక్కరూ నియమాలు పాటించాలని కోరారు. ముఖ్యంగా ఆటోడ్రైవర్లు తప్పక రూల్స్ పాటించాలని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ప్రతిరోజు వాహనాల కండీషన్ పరిశీలించుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్‌లో వాహనాలు నడపరాదని సూచించారు. ఆటోలలో కేపాసిటీకి మించి అత్యాశతో ఎక్కువమందిని ఎక్కించి ప్రమాదాలబారిన పడి జైలుపాలైన డ్రైవర్లు ఎంతోమంది ఉన్నారని, నేడు వారికుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా కుంగిపోతున్నాయని గుర్తుచేశారు. అతివేగం ఎప్పటికైనా ప్రమాదమని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయరహదారి భద్రత పెట్రోలింగ్ అధికారి సతీష్, చందు, గోపి, సురేష్, ఆటోడ్రైవర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నాగుబండి పుట్టినరోజు వేడుకలు



*నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):* పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు జన్మదినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి లోని మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్‌డేకేను మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కట్ చేసి స్వీట్స్‌ను పంపిణీ చేసారు. డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావుకు ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, చాగంటి మధుసూదన్‌రావు, కోదాటి శ్రీనివాసరావు, లింగం యలమంద, కుక్కల సామేలు, మాదాసు ఆదాం, కాసాని వెంకటేష్, కుండా శ్రీనివాసరావు, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, పగిడికత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 300 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



*నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):* రాయగూడెం గ్రామంకు చెందిన 300 కుటుంబాలు శనివారం ఖమ్మం నగరం నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికి ఆయన కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, కొర్లకుంట నాగేశ్వరరావు, నంబూరి రామారావు, సూరేపల్లి రవి, నాగరాజు, బైరు లక్ష్మీనారాయణ, కోసూరి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులను ఆకర్షించే విధంగా బౌద్ధస్తూపం అభివృద్ధి జరగాలి



*నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):* పర్యాటకులను ఆకర్షించే విధంగా బౌద్ధస్తూపం అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి వద్ద గల దక్షిణ భారతదేశంలో కెల్లా అతి పెద్దదైన బౌద్ధస్తూపంను ఆమె సందర్శించారు. బౌద్ధస్తూపం చుట్టూ ఆమె కలియతిరిగారు. బౌద్ధస్తూప ం పరిసరాలను ఆమె పరిశీలించారు. బౌద్ధస్తూపంకు సంబంధించిన చరిత్రను ఆమె అడిగి తెలుసుకున్నారు. బౌద్ధస్తూపం ఆవరణ నందు నిర్మాణంలో ఉన్న అతిథిగృహంను ఆమె పరిశీలించారు. రూ.2.50కోట్లతో బౌద్ధస్తూపం ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. బౌద్ధస్తూపం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయాలని ఆమె చెప్పారు. బౌద్ధస్తూపం అభివృద్ధి పై రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, నేలకొండపల్లి ఎంపివో సిహెచ్.శివ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి




*నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):* రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని ఎన్‌జిఆర్ ఫౌండేషన్ కార్యాలయం నందు ఎస్ఆర్‌డిఎస్ ఎనేబుల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో వ్యాపార నైపుణ్యం పై శిక్షణ పొందిన రెండవ బ్యాచ్‌కు చెందిన 35 మంది దివ్యాంగులకు ఆయన సర్టిఫికెట్‌లను అందచేసారు. టిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎస్‌బిఐ ఆర్ఎస్ఇటిఐ డైరక్టర్ చంద్రశేఖర్, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, ఎనేబుల్ ఇండియా తెలంగాణ స్టేట్ మేనేజర్ కొత్త మల్లిఖార్జున్, వీరనారి ఐలమ్మ ట్రస్ట్ వ్యవస్థాపకులు సరళ, బోడేపూడి వెంకటేశ్వరరావు, ఫౌండేషన్, మహిళా మండలి ప్రతినిధులు పద్మ, ప్రభావతి, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో కూడారై ఉత్సవం

*నేలకొండపల్లి, జనవరి 11 (ప్రభాతవార్త):* ధనర్మాసంను పురస్కరించుకుని నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం నందు శనివారం కూడారై ఉత్సవంను ఘనంగా నిర్వహిం చారు. ఉదయం 6గంటల నుంచి 8గంటల వరకు కూడారై ఉత్సవంను అర్చకులు నిర్వహించారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తులసి సహస్ర నామర్చనలు, మహిళల చేత కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వాహణా ధికారి కాముని శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ చిలకమర్రి లక్ష్మీకళ్యాణి, శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం అర్చకులు తూపురాణి మధుసూదనాచార్యులు, దేవాలయం సిబ్బంది చింతేటి కృష్ణమూర్తి, పగిళ్ల శ్రీను, తోట సత్యం పాల్గొన్నారు.



# 26 నుంచి నాలుగు సంక్షేమ కార్యక్రమాల అమలు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



*ఖమ్మం కార్పొరేషన్ జనవరి 11 ప్రభాతవార్త*

జనవరి 26 నుంచి పేద ప్రజల కోసం నూతనంగా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం అర్బన్ మండలం మల్లెమడుగులో నిర్మించిన 80 ఇళ్ల గృహ సముదాయాన్ని ప్రారంభించి, ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. సంక్రాంతి కానుకగా పేదలకు 80 డబుల్ బెడ్ రూం ఇండ్లు అందిస్తున్నామని అన్నారు. సంవత్సరం క్రితం ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని, గత 10 సంవత్సరాల సమయంలో జరిగిన అవకతవకలను సరి చేసేందుకు సంవత్సర సమయం పట్టిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు మన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే ఇందిరమ్మ ఇల్లు అని, రాబోయే రోజులలో వేల సంఖ్యలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. రాబోయే రోజులలో రోడ్డు, పార్క్ నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కూడా చర్యలు తీసుకుంటాననిమంత్రి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఇండ్ల కోసం చాలా రోజుల నుంచి ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నేడు శుభ దినమని అన్నారు. భూమి లేని నిరుపేదలకు సంక్రాంతి లోపు ఇండ్లు ఇవ్వాలనే లక్ష్యంతో గత నాలుగు నెలలుగా మంత్రి తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల నేడు ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇప్పుడున్న ఇండ్లకు రోడ్డు కోసం కూడా మంత్రి రెండు కోట్లు మంజూరు చేశారని, అదే విధంగా ప్రజల కోరిక మేరకు జనవరి 20 లోపు ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పాటుచేయడంజరుగుతుందని, ప్రజల అవసర పనులను మంత్రి వెంటపడి అధికారులతో చేయిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, , సంబంధిత అధికారులు, 60వ డివిజన్ కార్పొరేటర్ బద్దె నిరంజన్ కుమార్, 59వ డివిజన్ కార్పొరేటర్ పట్టపోతుల లలిత రాణి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా కార్యాచరణ

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



*ఖమ్మం, జనవరి 11, ప్రభాత వార్త :*

అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని అన్నారు. మండల స్థాయిలో తహసిల్దార్, ఎంపిడీఓ, మండల పంచాయతీ అధికారి, మండల వ్యవసాయ అధికారి ఈ పథకాల అమలుకు బాధ్యత వహించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించి జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసినా, వేయక పోయినా అందుతుందని, రైతులలో అనవసర అపోహలు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇల్లు లేదా కాలనీలుగా మారిన భూములు, రియల్ ఎస్టేట్ లే ఔట్, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలకు, గోదాములకు , మైనింగ్ కు వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు, రాళ్ళ, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుకూలంగా లేని భూములను జాబితా నుంచి తొలగించి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అమలు చేయాలని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12 వేలు రూపాయలను అందించనున్నట్లు, ఒక్కో విడతకు 6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 202324 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలని, గ్రామ సభలో జాబితాపై ఏవైనా అభ్యంతరాలు వస్తే ఎంపిడీఓ 10 రోజులలోగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, పట్టణాలలో మున్సిపల్ కమీషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడత క్రింద రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, ఈ జాబితాను అధికారులు జనవరి 15 లోగా ధ్రువీకరించి జనవరి 20 లోపు అభ్యంతరాలను స్వీకరించి జాబితా అందజేయాలని, గ్రామ/ వార్డు సభలను జనవరి 24 లోపు నిర్వహించి వ్యక్తిగత మంజూరు ఉత్తర్వులు జనవరి 26 నుంచి జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత, ఆ వివరాలను జిల్లా ఇంచార్జి మంత్రికి అందించాలని, ఏ గ్రామంలో ఎంత మంది అర్హులకు మొదటి విడత ఇల్లు అందించాలనేది మంత్రి పరిగణ ప్రకారం నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్కుమార్, అధికారులు, పాల్గొన్నారు.



# మంచి కథనాలతో 'వార్త' ఒక సంచలనం

- ప్రతికా రంగంలో 'వార్తా'కు సుస్థిర స్థానం...
- వాస్తవిక కథనాలతో ప్రజలకు మరింత చేరువ
- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో కోనేరు చిన్ని

*కొత్తగూడెం, జనవరి 11 - ప్రభాతవార్త:*



ప్రస్తుత పోటీ ప్రపంచంలో... మారుతున్న కాలానికి అనుగుణంగా సోషల్ మీడియా పరుగులు పెడుతున్న తరుణంలో పత్రికా రంగంలో మంచి కథనాలను రాస్తూ, వాస్తవాలను బయటపెడుతూ... ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు ఇన్వెస్టిగేషన్ కథనాలతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న 'వార్తా' జాతీయ పత్రిక సుస్థిర స్థానం ఏర్పర్చుకుందని, తనకంటూ ఒక ప్రత్యేకత ఉందని, వాస్తవిక కథనాలతో ప్రజలకు మరింత చేరువవుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అన్నారు. వార్తా పత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ ఆధ్వర్యంలో జరిగిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని వార్తా పత్రిక క్యాలెండర్‌ను తన నివాసంలో ఆవిష్కరించారు. యాజమాన్యానికి, విలేఖరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం ప్రజల సమస్యలను బహిర్గతం చేస్తూ ఇటు అధికారులు, అటు ప్రజల మధ్య వారధిగా ఉన్న పత్రిక వార్తా పత్రిక అని అభినందించారు. విలేఖరులు రేయిపగలు తేడా లేకుండా నిరంతరం కష్టపడి పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారని అన్నారు. వాస్తవిక కథనాలను ప్రచురిస్తుందని అన్నారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి ఇబ్బందులు, అక్కడ వారికి కావాల్సిన మౌలిక వసతుల గురించి కథనాలుగా ప్రచురించడంతో ఆయా గ్రామాల సమస్యలు అధికారుల దృష్టికి చేరుతున్నాయని అన్నారు. సమాజంలో పత్రికా రంగానికి ఎంతో విలువ ఉందని అన్నారు. మార్కెట్‌లోని ఎన్ని పత్రికలు వచ్చినా కానీ వార్తకు ఉన్న స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు. నిరంతరం కష్టపడి పనిచేస్తున్న విలేఖరులను అభినందించారు. రావి రాంబాబు, మసూద్, వార్తా విలేఖరులు శంకర్, ప్రతాప్‌లు పాల్గొన్నారు.

# భద్రాద్రి దేవస్థానంగా ఘనంగా కూడారై మహోత్సవం

*భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త*

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా శనివారం కూడారై మహోత్సవంను సంప్రదాయబద్ధంగా దేవస్థానం వైదిక సిబ్బంది నిర్వహించారు. ధనుర్మాస మహోత్సవాల్లో 27 రోజున కూడారై ని నిర్వహిస్తారు. అందులో భాగంగా 108 గంగాలాలతో పాయసాన్నం సిద్ధం చేసి శ్రీ రంగనాథునికి గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చివరగా ప్రసాదాన్ని స్వామివారికి నివేదన చేశారు.

సబ్‌ఎడిటర్లు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు అనుభవం కలిగిన
సబ్‌ఎడిటర్లు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
వార్త
సంప్రదించ వలసిన చిరునామా
జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364

## ఆయుర్వేద వైద్యుడు బాబు మృతి

*మధిర జనవరి 11 ప్రభాతవార్త*

మధిర పట్టణానికి చెందిన ప్రముఖ ఆయుర్వేద హోమియో వైద్యులు బాడిశెట్టి నాగ మస్తాన్ బాబు (42) ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. నెల రోజులుగా అనారోగ్యానికి గురైన ఈయన హైదరాబాదులోని ప్రముఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. సుమారు 15 ఏళ్ల నుండి ఈ ప్రాంతంలో ఆయుర్వేద హోమియో ఎలక్ట్రో హోమియో ఆక్యుపల్చర్ వైద్యవిధానాల ద్వారా ఈయన సామాజిక సేవ దృక్పథంతో సేవలందిస్తూ వస్తున్నారు. ఈయనకు భార్య ఇరువురు కుమారులు ఉన్నారు. అందరితో ఆత్మీయ ంగా పలకరించే ఈయన మృతి చెందిన వార్త స్థానికంగా విషాదాన్ని నింపింది. ఈయన అంత్యక్రియలు వారి స్వగ్రామం కడప జిల్లా రైల్వే కోడూరు లో ఆదివారం నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## నమ్మించి మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

*కామేపల్లి, జనవరి 11 ప్రభాత వార్త :*

నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై బి.సాయి కుమార్ శనివారం తెలిపారు.అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన బోడ మంగ్యాజీ గత సంవత్సరం కాలం నుండి ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగుల నుండి లక్షల రూపాయలు తీసుకొని వారికి ఉద్యోగాలు ఇప్పించకుండా డబ్బులు ఇవ్వకుండా తిరుగుతున్నాడని ఎస్ఐ తెలిపారు.కొత్తగూడెం, ఇల్లందు, ఖమ్మం ఏరియాలోని తెలిసిన వ్యక్తుల ద్వారా ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పుతు తప్పించుకొని తిరుగుతున్నాడని సింగరేణి మండలంకు చెందిన భూక్యా హరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన్నట్లు ఎస్సై సాయికుమార్ వెల్లడించారు.